
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 18, అక్టోబర్ 2023 16 పేజీలు



## గజలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయా రమ్మవారు

8వ పేజీలో...

# కలెక్టర్ గారూ.. మా గోడు పట్టదా?





**అత్యవసర పరిస్థితుల్లో వాడుకున్నారు .. వదిలేశారు.. అధికారుల బదిలీతో ధీనస్థితిలో చిరువ్యాపారులు**

**భద్రాచలం, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలంకు ఆధ్యాత్మికతో పాటు కష్ట, నష్టాలూ ఎక్కువే. పవిత్ర గోదావరి నది తీరంలో ఉండడంతో ఎగువ కురిసిన వర్షాలతో ప్రతి సంవత్సరం జూన్ నెల మొదలుకుని సెప్టెంబర్ నెల వరకు ఇక్కడ ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు వరదలు ముంచుకొస్తాయా అనే భయంతో జీవనం కొనసాగిస్తుంటారు. అయితే దీనికి తోడు గోదావరి వరదల అత్యవసర సమయాలలో ఇక్కడి చిరు వ్యాపారులను అధికారులు ఒత్తిడి మేరకు భోజనాలు, విద్యుత్ సరఫరాకు అవసరమైన సామాన్లను సమకూర్చడం, మౌలిక వసతులు కల్పించడం కోసం వరదలకు సంబంధించిన నిధులు వస్తాయని ముందస్తుగా పెట్టుబడి పెట్టించడం ఆనవాయితీగా వస్తుంది. గత సంవత్సరం కనీవిని ఎరుగని రీతిలో గోదావరి ప్రళయం సృష్టించడంతో లక్షలాది రూపాయల మేరకు పెట్టుబడులు పెట్టిన వ్యాపారులకు నేటికీ పూర్తి స్థాయిలో అధికారులు బిల్లులు చెల్లించలేదనే ఆరోపణలు ఉన్నాయి.

2వ పేజీలో...

# కలిసిరాని.. సాగు



2వ పేజీలో...

**ప్రభాతవార్త, ఖమ్మం :** పరిస్థితులు అనుకూలించకపోవడంతో రైతులకు వ్యవసాయం భారంగా పరిణమించింది. ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడుతుండడంతో రైతులు నష్టపోతున్నారు. ఆరుగాలం కష్టించి వరి సాగు చేస్తున్నప్పటికీ ఆశించిన ఫలితం కలగడం లేదని ఆవేదన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడగా అప్పుల పాలవుతున్నారు. అప్పులు తెచ్చి వడ్డీలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా పెట్టుబడి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడమే ఇందుకు కారణమని రైతులు అంటున్నారు. ఈ వానాకాలంలో జులై మాసంలో కురిసిన వర్షాలకు వరి సాగు చేశారు. ఆ తరువాత తీవ్ర వర్షాభావ పరిస్థి తులు నెలకొనడంతో సమస్యలను ఎదుర్కొన్నారు.



**తెగుళ్ల బారిన వరి పైర్లు**

**పెరుగుతున్న పెట్టుబడి**
**తగ్గనున్న దిగుబడి**
**మందులు పిచికారి చేసినా**
**అదుపులోకి రాని తెగుళ్ళు**



2వ పేజీలో...

## నా బలం ప్రజలు, కార్యకర్తలే

### ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మంలో నా బలం ప్రజలు, కార్యకర్తలే అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఖమ్మం కార్పొరేషన్ 24వ డివిజన్ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడుతూ.. ఎవరెన్ని నీచ రాజకీయాలు చేసినా, ఎంత మంది కట్టప్పలు వచ్చినా చివరికి గెలిచేది బహుబలి అని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలకు అన్ని తెలుసని, ప్రజలు ఎవరితో ఉండాలి, ఎవరు అభివృద్ధి చేస్తారు, ఎవరు మనకు అందుబాటులో ఉంటారు అన్న విషయం ప్రజలకు బాగా తెలుసు అని అన్నారు. ఎవరెన్ని దుష్ప్రచారాలు చేసిన ప్రజలు నాతోనే ఉన్నారన్న విషయం మీరు ప్రజల్లోకి వెళ్ళినప్పుడు మీకే తెలుస్తుందని, నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం వచ్చింది అంటే అది ప్రజలపై ఉన్న నమక్మంతోనే వచ్చింది

## కలెక్టర్ గారూ.. మా గోడు పట్టదా ..?

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సంవత్సరం జూలై 19వ తారీఖు నుండి నెల చివరి వరకు గోదావరి గోబూచులాడుతూ మొదటి ప్రమాద హెచ్చరికను దాటి మూడవ ప్రమాద హెచ్చరిక దిగువ స్థాయిలో ప్రవహించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రులు ముందస్తు జాగ్రత్తగా లోతట్టు ప్రాంత ప్రజలను సుమారు 120 మందిని స్థానిక నన్నపనేని మోహన్ జడ్పీహై స్కూల్ నందు పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి తరలించారు. ఇట్టి తరలించిన వరద బాధితులకు 10 రోజుల పాటు భోజన వసతి, మౌళిక వసతులు కల్పించారు. ఇట్టి సమయంలో గత సంవత్సరం ఎదురైన సమస్యలను దృష్టిలో పెట్టుకుని మా వల్ల కాదు మహాప్రభో మేము పెట్టుబడులు పెట్టలేము .. భోజన, మౌళిక వసతులు కల్పించలేమని అధికారులు చిరువ్యాపారులు మొరపెట్టుకున్నా వినకుండా మీ నిధులకు మేము హామీ, మమ్మల్ని నమ్మండి, మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో సహకరించాలని కోరడంతో స్థానిక అధికారులపై భారం వేసి యధావిధిగా వరద బాధితులకు నాణ్యమైన భోజన వసతితో పాటు మౌళిక సదుపాయాలను కల్పించారు. అంతేకాకుండా జూలై నెల చివరిలో గోదావరి వరద మరింత ఉధృతం కావడంతో సుమారు 1000 మంది పైబడి నిర్వాసితులను బీసీ సంక్షేమ హాస్టల్‌లకు తరలించి మూడు రోజుల పాటు భోజన సౌకర్యంతో పాటు మౌళిక వసతులు కల్పించారు. అత్యావసర సమయాల్లో తమతో స్థానిక అధికారులు పెట్టుబడులు పెట్టించి అవసరం తీరిన తరువాత పట్టించుకోకుండా వదిలేశారని, చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-కలెక్టర్ గారూ .. మా గోడు పట్టదా ..?

సార్వత్రిక ఎన్నికల ముందు పాలన పరమైన నిబంధనలో భాగంగా స్థానిక అధికారులను ఇతర ప్రదేశాలకు బదిలీ చేయడం జరిగింది. దీనితో వరదల సమయంలో పెట్టుబడి పెట్టిన నిధులను స్థానిక అధికారులు ఇప్పిస్తారని .. కొద్ది రోజులు ఆలస్యం అయినా మా డబ్బులు మాకు వస్తాయని కొండంత ఆశతో ఉన్న చిరువ్యాపారులకు ఒక్కసారిగా స్థానిక అధికారుల బదిలీలు షాక్ ఇచ్చినట్లు అయ్యింది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు వీటికి సంబంధించిన సమాచారం మా దగ్గర ఏమీ లేదని దీనికి మేము బాధ్యులం కాదని, మేము ఏమీ చేసేది లేదని సమాధానం ఎప్పడంతో స్వయాన జిల్లా కలెక్టర్ గారూ .. మా గోడు పట్టదా ..? మమ్మల్ని ఆదుకోరా ...? మా కష్టాల నుండి మమ్మల్ని దరి చేర్చండి మహా ప్రభో అని స్థానిక చిరువ్యాపారులు వేడుకుంటున్నారు. అయితే ఇట్టి వరదలకు సంబంధించిన నిధులపై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. వరదలకు సంబంధించిన నిధులు కొంత మేరకు విడుదల చేసి కొంతమంది వరకే నగదు చెల్లించి మరికొంతమందికి చెల్లించకపోవడంపై ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అయ్యాయా ..? అయితే పక్క దారి పట్టాయా ..? లేక ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో నిధులు రాలేదా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. డివిజన్, మండల స్థాయి అధికారులు బదిలీలపై వెళ్ళడంతో వరదల సమయంలో పనిచేసిన స్థానిక అధికారులను చిరువ్యాపారులు మా పెట్టుబడులకు సమాధానం చెప్పండని నిలదీయడంతో కింది స్థాయి సిబ్బంది ఏమి చెప్పాలో తెలియక .. ఏం చెయ్యాలో తెలియక ముఖం చాటేసుకుని తప్పించుకుని తిరుగుతున్నట్లు సమాచారం. ఇట్టి పరిస్థితిపై స్వయాన జిల్లా కలెక్టర్ గారూ దృష్టి కేంద్రీకరించి సమస్య పరిష్కరించి ప్రతి సంవత్సరం వరదల సమయంలో మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సహకరిస్తున్న చిరువ్యాపారులకు నమ్మకం కలిగించాలని, కింది స్థాయి సిబ్బంది పరిస్థితిని అర్థం చేసుకుని పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## కలిసి రాని వానాకాలం సాగు

మొదటి పేజీ తరువాయి

వరి పైర్లు ఎండిపోతుండడంతో బోర్లు, బావులు నిర్మాణం చేసి సాగునీటి సౌకర్యాన్ని కల్పించుకున్నారు. అయినప్పటికీ ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడంతో పొట్టదశలో ఉన్న వరిపైర్లు ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం వరి పైర్లకు తెగుళ్ల సోకడంతో రైతులు నివారణ చర్యలు చేపట్టారు. బోర్లు, బావులు సాగర్ ఎడమ కాల్వ కింద సాగు చేసినా వరి పైర్లకు తెగుళ్లు సోకాయి. సుడిదోమ తాటాకు, అగ్గి తెగులు, పాముపొడ, తదితర తెగుళ్ల సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనలు, సలహాలు తీసుకొని నివారణ చర్యలు చేపట్టారు. ఏమోతాదులో మందులను పిచికారి చేయాలో అదికారులు సూచించగా రైతులు అనుసరిస్తున్నారు. అయినప్పటికీ తెగుళ్లు అదుపులోకి రావడం లేదు. పెట్టుబడి పెరుగుతోంది. ఉష్ణోగ్రతల్లో మార్పుల ఫలితంగానే వరి పైర్లు తెగుళ్ల బారిన పడుతున్నాయి. వేలాది రూపాయలు వెచ్చించి క్రిమిసంహారక మందులను పిచికారి చేస్తున్నారు. అయినప్పటికీ తెగుళ్లు అదుపులోకి రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఉదయం మధ్యాహ్నం వేళల్లో ఉష్ణోగ్రతలు పెరగడం రాత్రి వేళల్లో వాతావరణం చల్లబడడం తదితర కారణాలతో వరి పైర్లకు తెగుళ్లు సోకుతున్నాయి. సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో ఎప్పుడు ఈ రకమైన పరిస్థితులను ఎదుర్కోలేదని రైతులు అంటున్నారు. ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు ఉక్కపోత కూడా తీవ్రంగా ఉంటుంది. ఈ కారణంగానే సుడిదోమ, అగ్గి తెగుళ్లు, సోకుతున్నాయని రైతులు వాపోతున్నారు. ఒకవైపు తెగుళ్ల నివారణ చర్యలు తీసుకుంటుండగా మరోవైపు సాగర్ ఎడమ కాల్వ నీరు చివరి భూములకు అందకపోవడంతో వరి పైర్లు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా ఎడమ కాల్వ కింద వరి సాగు చేసిన రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఈ ఏడాది దిగుబడి తగ్గడం ఖాయమంటున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందనే నమ్మకం లేదంటున్నారు. రైతుబంధు కింద ఆర్థిక సహాయం అందినప్పటికీ అంతకు ఎక్కువగానే పెట్టుబడి అయిందని రైతులు పేర్కొంటున్నారు. పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడంతో ఈ వానాకాలంలో ఎంతో మంది రైతులు భూములను బీళ్లుగా ఉంచారు. సాగునీటి సౌకర్యం లేని రైతులు వానాకాలం వ్యవసాయ పనులు చేపట్టలేదు. నష్టం వస్తుందని ముందుగానే భావించి వరిసాగు చేయలేదు. దీంతో యాసంగి సీజన్‌పై రైతులు కొండంత ఆశలు పెట్టుకున్నారు. పరిస్థితులు అనుకూలిస్తే యాసంగి వరిసాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు. లేని పక్షంలో రెండు సీజన్లకు క్రాప్ హాలిడే ప్రకటించుకోకతప్పదు. తీవ్ర వర్షాభావ పరిస్థితులే నష్టపరిచాయంటున్నారు. పరిస్థితులు అనుకూలంగా ఉండవని భావించినట్లయితే వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరిసాగు చేయకపోయేవాళ్లమని రైతులు అంటున్నారు. అదే విధంగా పత్తి, వేరుశనగ, తదితర పంటలు కూడా ఆశాజనకంగా లేవు. వ్యవసాయశాఖ అదికారులు అంచనా వేసిన ప్రకారం ఈ వానాకాలంలో వరిసాగు చేయలేదు. వేలాది ఎకరాలు బీళ్లుగా ఉండడంతో పంట దిగుబడి కూడా తగ్గనుంది. వ్యవసాయాశాఖాధికారులు గ్రామాల్లో రైతు సదస్సులను నిర్వహించి క్షేత్ర పర్యటన చేపట్టి తెగుళ్ల నివారణకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తూ రైతులకు ప్రయోజనం కలిగేలా చూస్తున్నారు. పరిస్థితులు ఏ మేరకు అనుకూలించనున్నావో వేచి చూడాలి. మరో నెల రోజుల్లో వరి పైర్లు కోయనున్నారు.

## బీ ఫాంలు అందుకున్న తర్వాత సమావేశంలో పాల్గొంటున్నాం

-గడిచిన 5 ఏళ్లు ప్రజలు మమ్మల్ని బీఆర్ఎస్ పార్టీలో చూశారు

-భిన్నంగా బీఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయం

-సీఎం కేసీఆర్‌కు ఖమ్మం జిల్లా నుండి అత్యధిక సీట్లు గెలిచి బహుమతిగా ఇస్తాం

-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. 15వ తేదీన అందరూ బీ ఫాంలు అందుకున్న తర్వాత సమావేశంలో పాల్గొంటున్నామని, గడిచిన 5 ఏళ్ల ప్రజలు మమ్మల్ని బీఆర్ఎస్ పార్టీలో చూశారని, 2014, 18 ఎన్నికల లాగా కాకుండా ఇప్పుడు అందుకు భిన్నంగా బీఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల్లో విజయం కొనసాగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని సర్వేలు, మేధావులు అంతా సీఎం కేసీఆర్ మూడవసారి విజయం సాధిస్తారు అని ఇప్పటికే వెల్లడించారని తెలిపారు. సీఎం కేసీఆర్ ఖమ్మం జిల్లా నుండి అత్యధిక సీట్లు గెలిచి బహుమతిగా ఇస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎవరో ప్రజలకు



తెలుసని, ప్రత్యర్థి పార్టీలు వారికి అభ్యర్థి ఎవరో తెలుసుకోవడానికి తర్జన భర్జన అవుతున్నారని ఎద్దేవా చేశారు. చిన్న రాష్ట్రాన్ని నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టిన సీఎం కేసీఆర్ మూడవసారి విజయం అందించే బాధ్యత ఖమ్మం జిల్లా ప్రజలపైనా ఉందన్నారు. మా అభ్యర్థులు అందరినీ కారు గుర్తుపై ఓట్ వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రేపు జరగబోయే ఎన్నికల్లో ఖమ్మం ప్రజల ఆశీర్వాదం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ఖమ్మం రానున్నారని, తెలంగాణ సాధించుకున్న తర్వాత 10 ఏళ్లలో తెలంగాణలో చాలా అభివృద్ధి జరిగిందని అన్నారు. కేసీఆర్‌కు మూడవసారి సీఎంగా ప్రజలు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే రాములు నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థులు సండ్ర వెంకట వీరయ్య, మధన్ లాల్, లింగాల కమల్‌రాజ్, నాయకులు పగడాల నాగరాజు, ఆర్‌జేసీ కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## నా బలం ప్రజలు, కార్యకర్తలే

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులు లేవని, ఇక ముందు రావని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కనీసం కరెంట్ ఉండెనా, రోడ్లు ఉన్నాయా, ఇంటింటికీ త్రాగునీరు ఉన్నాయా, మూరుకి కూపం తప్ప ఏముంది ఖమ్మంలో, ఇవ్వాళ ఎలా ఉంది ఖమ్మం చెప్పాలన్నారు. నా కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన, వారి జోలికి వచ్చినా మూల్యం చెల్లించుకుంటావ్ జాగ్రత్త అని హెచ్చరించారు. అనంతరం 24వ డివిజన్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అబ్దుల్ రెహమాన్, సెక్రటరీ గోలి రామారావులు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో గత మెజార్టీ కంటే అధిక మెజార్టీని ఇచ్చి ఇక్కడ పువ్వాడ అజయ్‌ను గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. డివిజన్ నాయకుడు పిల్లి విజయ్ పాల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, పారా ఉదయ్‌కుమార్, అమరాగాని వెంకటేశ్వర్లు, కార్పొరేటర్‌లు కర్నాటి కృష్ణ, మక్బూల్, పల్లా రోజ్ లీన, నాయకుడు మాఈజ కార్పొరేటర్ మందడపు మనోహర్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సూరపనేని శేషగిరి బాబు, యూత్ అధ్యక్షుడు పేశెట్టి మనోహర్, మైనార్టీ నాయకుడు తాజ్ ఉద్దీన్, యూత్ సెక్రటరీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు దర్శనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీకనకదుర్గమ్మ అమ్మవారు మంగళవారం మూడవ రోజు ధనలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం మూలవరులకు పంచామృతాభిషేకములం, ఉత్సవమూర్తులకు అభిషేకములు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుంకుమపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల నడికుడి గ్రామం వద్ద శ్రీకాళికా అమ్మవారి దేవాలయంలో ములకపాడు, దుమ్ముగూడెం, తదితర మండపాల్లో కొలువై ఉన్న అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో ఉన్న బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారు మంగళవారం గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి మండప కమిటీ ఏర్పాటు చేసిన మండప డెకరేషన్, అమ్మవారిని కూర్చోబెట్టడానికి ఏర్పాటు చేసిన ఉయ్యాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపంలో మహిళా భక్తులకు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఉత్సవకమిటీ సభ్యులుగా రామా, అశోక్, అరుణ్, రామకృష్ణ, అనిల్, దత్తు, సత్తి, లక్ష్మణ్, సాయి గణేష్, చరణ్ సాయి, చెన్నై చంటి, మణి తదితరులు వ్యవహరించారు.

## ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. మంగళవారం పట్టణంలోని పాతమార్కెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో అమ్మవారు శ్రీగాయత్రి దేవీగా దర్శనం ఇచ్చారు. అదేవిధంగా అదేవిధంగా శ్రీ ఉమా సమేత రామలింగేశ్వరి స్వామి దేవాలయంలోని ఉమాదేవి అమ్మవారు శ్రీఅన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్ల మండపాల్లో మహిళా భక్తులు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## ఎన్నికల నియమావళి పాటించండి



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 17, ప్రభాతవార్త

శాసనసభ ఎన్నికల నేపద్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళినిపాటించాలని కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వివిధరాజకీయ పార్టీల నాయకులు, ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ అనుమతులు లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించకూడదని, 50 వేలకు మించితీసుకువెళ్ళే నగదుకు తగిన ఆధారాలు చూపాలని, ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.సి – విజిల్ యాప్ ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని, కేసులు నమోదయితే ఇబ్బందులను ఎదుర్కొనాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సిఐ శ్రీనివాస్,స్థానిక ఎస్సై షాహిన, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## "ఆరోగ్య మహిళ" ను సద్వినియోగం చేసుకోండి



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 17, ప్రభాతవార్త

ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించే "ఆరోగ్య మహిళ" కార్యక్రమంలో ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలు వైద్యశాలను సందర్శించి, తగిన పరీక్షలు చేయించుకునివైద్యుల సలహామేరకు మందులు వాడాలని, ఈ అవకాశాన్ని మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలనివైద్యాధికారిణి తన్మయి కోరారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను పరీక్షించి వారిలో వచ్చే పలు రకాల సమస్యలు, వ్యాధుల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఫైలేరియా బాధితులకు కిట్లు పంపిణీ చేసి వాటిని ఎలా వాడాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందికృష్ణయ్య, శారాణి, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

## మానవతామూర్తులు ముందుకు వచ్చి ఆదుకోవాలి...

### కామేపల్లి ఎమ్మార్పీ సిపిఓ కె.శ్రీనివాసరావు వేడుకోలు



కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:

కె.శ్రీనివాసరావు గత 15సంవత్సరాలుగా కామేపల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో సీసీవోగా పనిచేస్తున్నారు.గత కొంతకాలంగా పిట్స్ తో బాధపడుతూ ఉన్నారు.అయితే హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చెకప్ చేయించుకుంటే బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయిందని డాక్టర్ తెలిపారు.దానివలన ఫిట్స్ రావడంతో ఆరోగ్యం క్షీణించడం జరుగుతోంది.మందులు వాడినా... ప్రయోజనం ఉండదని చెప్పడం వలన ఆపరేషన్ చేయాలని డాక్టర్ చెప్పారు.దానికోసం రూ.7లక్షలు పైన డబ్బులు కావాల్సి ఉంటుందన్నారు.అది నా తలకు మించిన భారం అని ఆలోచించి వద్దు అనుకున్నాను.కానీ గడిచిన నెల నా ఆరోగ్యం మరీ తీవ్రంగా క్షీణించడం వలన అర్జెంట్ గా హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వాల్సి వచ్చింది.ఇప్పుడు నన్ను అబ్జర్వేషన్ లో ఉంచారు.ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పినందున దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా సహాయం చేయాలని ప్రార్థిస్తున్నాను.పెద్ద మనస్సు తో దాతలు ముందుకు రావాలని కోరుకుంటున్నారు. 9000438493 ఫోన్ నెంబర్ కు దాతలు ఆర్థిక సహాయం అందించి నా ప్రాణాన్ని కాపాడి ఆదుకోవాలని శ్రీనివాస్ మంగళవారం దీనంగా వేడుకున్నారు.

## తల్లాడలో ఆర్టీసి బస్ లో పోలీస్ ల సోదాలు

### - లక్ష రూపాయల పట్టివేత

తల్లాడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడ పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం ఎస్సై పి. సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ లు పలు వాహనాలను తనిఖీలు నిర్వహించారు. కొత్తగూడెం వైపు నుండి ఖమ్మం వైపు వెళుతున్న ఆర్టీసి బస్సు లో ఓ వ్యక్తి లక్ష రూపాయల నగదును తీసుకెళుతుండగా పోలీస్ లు తనిఖీలు చేపట్టి అట్టి నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నగదును తీసుకెళ్ళటంతో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలో భాగంగా వాటిని పోలీస్ లు సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ కానిస్టేబుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అయిన రైతులు రుణాలు పొందగలరు

దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 17, ప్రభాతవార్త:

విశాలసహకార పరపతి సంఘం నందు 3353 సభ్యులకు గాను 591 మంది సభ్యులకు రుణమాఫీ అయి ఉందని, మరలా రుణాలు పొందగలరని సొసైటీ అధ్యక్షులు, జిల్లా రైతు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి రుణ మాఫీ అయిన సభ్యులు రుణం పొందడానికి రైతుల భూమి యొక్క పాస్ బుక్, ఆధార్ కార్డు జీరాక్స్ లను సొసైటీ కార్యాలయంలో అందజేసి రుణాలు పొందాలని తెలిపారు. అలాగే సొసైటీ నందు రైతులకు అవసరమైన ఎరువులు యూరియా, పొటాష్, 2828, కంపోస్టు ఎరువుల అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు

### భూక్యా శ్రీను రెండు కాళ్ళు తొలగింపు



తిరుమలాయపాలెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని పాతర్లపాడు స్టేజి వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం నుండి వరంగల్ వైపు వెలుతున్న



లారీ ఎపి 02, టీఈ 3677 నెంబర్ గల భారీ అతివేగంగా వచ్చి టీఎస్ ఏ4ఇఆర్ 7714ద్విచక్ర వాహనం పాతర్లపాడు వెలుతుండగా అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనం వెనకాల భాగంలో ఢీకొనగా ద్విచక్ర వాహనంపై వెలుతున్న కూసుమంచి మండల పూరియాతండా గ్రామానికి చెందిన గుగు లోతు వీరు భూక్యా శ్రీను తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో గుగులోతు వీరుకి రెండు కాళ్ళు తొలగించగా భూక్యా శ్రీనుకి గాయాలు కావటంతో చికిత్స అందిస్తున్నారు. గుగులోతు వీరు , భూక్యా శ్రీను పాతర్లపాడు గ్రామంలో కౌలుకి వ్యవసాయ భూమి తీసుకొని సాగు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదం జరగటం వారి కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ప్రమాదం జరిగిన స్థలాన్ని ఎస్సై శ్రీనివాస్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎక్సైజ్ దాడులు - ముగ్గురి అరెస్ట్

హుజూర్ నగర్ టౌన్ అక్టోబర్ 17 ప్రభాతవార్త

హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సూర్యాపేట డిటిఎఫ్ మరియు నల్లగొండ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పలుచోట్ల దాడులు నిర్వహించి 3 కేసులునమోదు చేసినట్లు సిఐ నాగార్జునరెడ్డి మంగళవారం తెలిపారు. చౌటపల్లికి సారా తరలిస్తున్న భూక్యా గోవిందును అరెస్టను అరెస్ట్ చేసి ఒక టివిఎస్ ఎక్స్ ఎల్ బైక్, 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకోగా అలాగే కొత్తతండా భూక్య సేవా మఠంపల్లికి సారా తరలిస్తుండగా అతన్ని అరెస్ట్ చేసి 16 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి టివిఎస్ ఎక్స్ ఎల్ బైక్ స్వాధీనం చేసుకున్నామన్నారు. అవిరేణికుంటతండా నుండి పెదవీడుకు సారా తరలిస్తున్న బాణోతు కొండాను అరెస్ట్ చేసి అతనినుంచి 15 లీటర్ల సారా, హీరో బైక్ ను స్వాధీనం చేసుకొని ముగ్గురిని రిమాండ్ చేసినట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు





కారేపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :

ఇల్లందు ఖమ్మం రహదారి మార్గంలో కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 2మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా భీమవరానికి చెందిన తత్తిళ్ళ పట్టి శ్రావణి ఇల్లందు వెలుతుండగా కారేపల్లి క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న నర్సరీలో నుండి మధురానగర్ కు చెందిన గుగులోత్ సురేందర్ ద్విచక్ర వాహనంతో ఇరువైపులా చూడకుండా ఒక్కసారిగా రోడ్డుపైకి ఎక్కుతూ శ్రావణ్ వాహనాన్ని ఢీకొట్టడంతో కిందపడ్డారు. ఈ ప్రమాదంలో స్రవంతలకు బలమైన గాయం కావడంతో స్థానికులు 108కు సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటనా స్థలానికి చేరకుని క్షతగాత్రున్ని అంబులెన్స్ లో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

## కారేపల్లి క్రాస్ రోడ్డులో ముమ్మర తనిఖీలు



కారేపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :

కారేపల్లి క్రాస్ రోడ్ లో ఎన్నికల విధులలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా తనిఖీ కేంద్రం వద్ద మంగళవారం సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి, కామేపల్లి ఎస్సైలు పుష్పాల రామారావు, ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఖమ్మం , ఇల్లందు ప్రధాన రహదారిపై వెళ్ళే ప్రతీ వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదే విధంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణీకుల బ్యాగులు, సంచులను తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ. 50వేలు కంటే ఎక్కువ నగదు వెంట ఉంటే తప్పనిసరిగా అందుకు సంబంధించిన ఆధారాలు ఉండాలని, లేకుంటే డబ్బును ఎన్నికల కమీషన్ నియమావళి ప్రకారం సీజ్ చేస్తామని పోలీస్ అధికారులు తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీ సిబ్బందికి వాహనదారులు సహకరించాలని కోరారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు రంగయ్య మృతి



ఖమ్మం రూరల్, అక్టోబర్ 17, ప్రభాత వార్త

ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు ఉప్పుగుండ్ల రంగయ్య (80) అనారోగ్యంతో ఇంటివద్ద మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ చైర్మన్ మహ్మద్ మౌలానాలు రంగయ్య భౌతిక కాయంపై అరుణ పతాకం కప్పి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అతనికి భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆజ్మీరా రామ్మూర్తి నాయక్, పగిళ్ల వీరభద్రం, జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, సర్పంచ్ ఉప్పుగండ్ల వెంకట నారాయణ, మండల సమితి సభ్యులు ఏలూరి భాస్కర్, గ్రామశాఖ కార్యదర్శి ఆరెంపుల కొరవి వీరయ్య, స్థానిక నాయకులు సైదులు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




## భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి కంకిపాడు వాస్తవ్యులు పోలాసిచిన కోటేశ్వరరావు రూ.1,00,116లు విరాళంగా సమర్పించారు. మంగళవారం శ్రీస్వామి వారి దర్శనార్థం దేవస్థానానికి విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## హెల్త్ వర్కర్ అండ్ ట్రైనింగ్ కోర్సుకై ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం ప్రభుత్వ గిరిజన ఎంపీహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) ట్రైనింగ్ స్కూల్‌లో 2023 -2025 (2 సంవత్సరాలు) మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ అండ్ ట్రైనింగ్ కోర్సు కొరకు మొదటి సంవత్సరంలో ప్రవేశం నిమిత్తం ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఏ గ్రూపు వారైనా 17 సంవత్సరాలు నిండిన అవివాహిత, వితంతు, ఒంటరి మహిళలు అయిన గిరిజన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్ అప్లికేషన్ కొరకు ధ కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిటీ వెల్ఫేర్ తెలంగాణ, హైద్రాబాద్ పేరు మీద ఉన్న ఏదైనా బ్యాంకు నుండి రూ.200లు డీడీ తీసుకుని హెచ్‌టీటీపీ ://సీహెచ్‌టీడబ్ల్యూ.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ నుండి ఈ నెల 20వ తేదీ లోపు డౌన్‌లోడ్ చేసుకుని, సర్టిఫికేట్‌లు జత చేసి ప్రిన్సిపాల్ గిరిజన ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) ట్రైనింగ్ స్కూల్ భద్రాచలం వారికి ఈ నెల 21వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని తెలియజేశారు. వివరాలకు 8919393686 నెంబర్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## 4 కిలోల గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు మంగళవారం ఉదయం కూనవరం చెక్ పోస్టు, భద్రాచలం వద్ద విజయలక్ష్మి ఎస్సై , పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాద్‌కు చెందిన వైభవ్, ప్రజ్వల్‌లు మోటార్ సైకిల్‌పై 4 కిలోల గంజాయిని ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలోని సీలేరు పరిసర ప్రాంతాలలో అర్జున్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్‌లో మహమ్మద్ సోమిబ్ అమ్మటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. హైదరాబాద్‌కి చెందిన మహమ్మద్ అక్బర్‌పైన తెలిపిన ఇద్దరికీ మోటార్ సైకిల్ ఇచ్చి గంజాయి తీసుకురమ్మని ప్రోత్సహించాడు. ఈ పట్టుబడిన ఇద్దరు నిందితుల వద్ద నుండి 4 కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి విలువ రూ.1.35 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి వైభవ్, ప్రజ్వల్ నిందితులను రిమాండ్‌కు తరలించారు.



## ఆదివాసీ విద్యార్థినికి ఆర్థిక సహాయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



దుమ్ముగూడెంలోని ఏజెన్సీ గ్రామమైన పెద్దబండిరేవు గ్రామానికి చెందిన సోయం చోప్రదేవి అనే విద్యార్థినికి కొర్సా వెంకటేశ్వరరావు (కే.వీ) రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. చోప్రదేవీ నగర్‌కర్నూల్‌లో వ్యవసాయం విద్యా కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ మూడవ సంవత్సరం చదువుతుంది. మూడవ సంవత్సరం ఫీజు కట్టలేని పరిస్థితుల్లో ఆ విద్యార్థిని కళాశాలకు వెళ్ళకుండా ఇంటి దగ్గరే చదువు మానేసి ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న కొర్సా వెంకటేశ్వరరావు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు చేతులమీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సోయం కామరాజు మాట్లాడుతూ .. అనేకమంది నిరుపేద ఆదివాసీ విద్యార్థులు ఆర్థిక పరిస్థితి సరిగా లేక చదువులు ఆపుతున్నారని, ఇప్పటికే కొర్సా వెంకటేశ్వరరావు అనేక సందర్భాల్లో నిరుపేదలకు ఆర్థిక సహాయాన్ని అందించారని ఆయన గుర్తుచేశారు. ప్రతి ఆదివాసీ విద్యార్థి తమ లక్ష్యాలను సాధించాలని అందుకు పేదరికం అడ్డుగా ఉండకూడదని, ప్రతి సమస్యపై పోరాడి లక్ష్యానికి చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోయం యేసుబాబు, కుర్సం రవి, మెచ్చా దుర్గారావు, సోయం రవి, సోయం నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ మండల అధ్యక్షుడుగా పాయం సింగరాజు ఎన్నిక

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సీఎం అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంపై నమ్మకంతో బహుజన రాజ్య స్థాపనలో నేను భాగస్వామిని కావాలని దృఢ సంకకల్పంతో ఆర్ఎస్పీ ఆధ్వర్యంలో పాయం సింగరాజు బిఎస్పిలో చేరానని తెలిపారు. మంగళవారం సమావేశంఒల బూర్గంపహాడ్ మండల అధ్యక్షునిగా పాయం సింగరాజుని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాయం సింగరాజు మాట్లాడుతూ.. ఆర్ఎస్ ప్రవీణ్కుఉమార్ నాకు ఇచ్చిన బాధ్యతను నెరవేరుస్తానని, బీఎస్పీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలియజేశారు. పినపాక నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపు కొరకై బూర్గంపహాడ్ మండలంలో విశేష కృషి చేస్తానని తన ఆకాంక్షను తెలియజేశారు. ఈ సందర్భంగా అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు ఇర్పా రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రమణ, జిల్ల ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, సహచర జిల్లా నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## భయాందోళనకు గురి కావొద్దు

*భద్రాచలంక్రైం ప్రభాతవార్త:*

ఎన్నికల షెడ్యూలు విడులైన సందర్భంగా పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో డబ్బులు పట్టు బడితే, నగదుకు సంబంధించిన ఆధారాలు చూపితే అప్పగిస్తామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు తమ అవసరాల నిమిత్తం రూ.50వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లద్దని సూచించారు. మద్యం, డబ్బుల పంపిణీని అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు టౌన్ సిఐ నాగరాజు రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు చెక్ పోస్టులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.



## బిఆర్ఎస్ నేతలంతా బంధి పోట్లే

**-పార్టీ మార్పులపై పువ్వాడకు మాట్లాడే అర్హత లేదు**

**-మీ పరిపాలన నచ్చకే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు**

**-జిల్లాలో నీ ఓటమి ఖాయం**

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, జావేద్**

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*



బందీ పోటు దొంగలు కాంగ్రెస్‌లో లేరని, అసలైన బంధి పోటు దొంగలు బీఆర్ఎస్ పార్ట నాయకులే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత రెండు మూడు రోజుల నుండి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బంది పోటు దొంగల్లా వచ్చి పార్టీ మార్పులు చేపిస్తున్నారని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ పార్టీకి పువ్వాడ అజయ్‌కుమార్‌కు లేదని హితవు పలికారు. అధికార పార్టీలో ఉండి కూడా ప్రతిపక్ష పార్టీ వైపు ప్రజలు చూస్తున్నరంటే రాష్ట్రంలో ఉన్న రాచరిక పాలన కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుందని తెలిపారు. పార్టీ మారేవాళ్ళకి కాంగ్రెస్ పార్టీ ఏ ఆశ చూపడం లేదని కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకుని పార్టీలోకి వస్తున్నారని అన్నారు. పువ్వాడ అజయ్‌కుమార్ మమతా రోడ్డులో రెండు డివైడర్లు నాలుగు బల్బులు పెట్టి అభివృద్ధి చేశామని జబ్బలు చరుచుకుంటున్నాడని ఎద్దేవా చేశారు. ఖమ్మం అభివృద్ధి వాన వస్తే వల వల గాలి వస్తే గల గల అన్నట్టు ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీఆర్ఎస్ అధిష్టానం అవాకులు చవాకులు పేలుతుందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెసోటను కాపీ కొట్టి ప్రచారం చేయడం బీఆర్ఎస్‌కు ఆనవాయితీ అయింది అని అన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించే ముందు కేటీఆర్, కవిత, హరీష్‌రావు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు భారీగా పెరిగాయని, రానున్న 20 రోజుల్లో ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కార్పొరేటర్లతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రమాణాలు చేపిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అయినా కూడా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో బీఆర్ఎస్ కాకావికలం అవుతుందని తెలిపారు, రైతు భరోసా, మహాలక్ష్మి, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి పంటకు మద్దతు ధర, యువత కోసం విద్యా భరోసా, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, చేయూత పతకం, మహిళలకు ఉచిత ప్రయాణం హామీలతో కాంగ్రెస్‌పై ప్రజలకు ఆదరణ పెరిగిందని ఖచ్చితంగా తెలంగాణలో ఎర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో మంత్రి దీన్ని చూసి తట్టుకోలేక ఆగమాగం అవుతున్నాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్ కామర్తపు మురళి, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, దుద్ధుకూరి వెంకటేశ్వర్లు, రఫేదా బేగం తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అవతారం

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:*

దేవి నవరాత్రులోలన భాగంగా మంగళవారం గాయత్రి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కిమటీ నిమ్మతోట ముస్తఫా నగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి శర నవరాత్రుల మండపం వద్ద అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. దేవి నవరాత్రులు జరుగుతున్న తొమ్మిది రోజులు రోజుకో అవతారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తుందని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక రమాదేవి, భాగ్యలక్ష్మి, దుర్గాదేవి, టీ.పద్మ, ఉష, మాధవి, అనసూర్య, విజయ, శ్రీదేవి, రాజేశ్వరి, లక్ష్మి, నవమాల, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# 19న కేంద్రమంత్రి మధిరలో పర్యటన

## -ప్రజలతో,పార్టీశ్రేణులతో సమావేశాలు

మధిర,అక్టోబర్17ప్రభాతవార్త

కేంద్ర సామాజికన్యాయశాఖ మంత్రి ఎ.నారాయణస్వామి బిజెపి ఎపి సంఘటన ప్రధానకార్యదర్శి మధుకర్‌జిలు ఈనెల 19న మధిర నియోజకవర్గ కేంద్రంలో పర్యటించ నున్నట్లు ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లాసత్యనారాయణ తెలిపారు. మంగళవారం మధిరలోని పార్టీ కార్యాలయంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, దళితమోర్చా రాష్ట్ర బాద్యుడు విజయరాజు,నియోజకవర్గ



కన్వీనర్ ఏలూరినాగేశ్వరరావులతో కలిసి ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి పేద,బడుగు,బలహీనవర్గాల సంక్షేమానికి పెద్దపీఠవేసిందన్నారు. తెలంగాణరాష్ట్రంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టిన ఘనత ప్రధానిమోడీదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగబోనున్న ఎన్నికల్లో భాజపాకు ప్రజలు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో పార్టీ అభ్యర్ధిని ప్రకటించడంతో పాటు గెలుపుకోసం శాయశక్తులా పార్టీ శ్రేణులు కృషిచేయాలన్నారు. ఈమేరకు పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారాన్ని నిర్వహించే క్రమంలో శ్రేణులకు బూత్‌స్థాయిలో దిశానిర్ధేశనం చేసేందుకు కేంద్రంమంత్రి నారాయణస్వామి పర్యటించనున్నట్లు గల్లా తెలిపారు. వీరి పర్యటనలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా,నియోజకవర్గ, మండలస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ గెలుపు అస్త్రాలు

## -మధిరలో అన్నీతానై కాంగ్రెస్ ప్రచారంలో 'నందిని'

మధిర,అక్టోబర్17ప్రభాతవార్త

రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజల ముందుకు వచ్చిందని, ఇవే పార్టీ గెలుపుకు అస్త్రాలుగా మారనున్నాయని మధిర సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క సతీమణి మల్లునందిని అన్నారు. మంగళవారం మధిరలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధిగా ఉన్న భట్టివిక్రమార్క తరుపున ఎప్పటిలాగే అన్నీతానై తనయుడు సూర్యవిక్రమాదిత్యతో కలిసి ప్రచారాన్ని ముమ్మరం చేసారు. మధిర పట్టణంలోని ప్రముఖులను,విద్యావేత్తలను,రాజకీయనాయకుల ను కలిసారు. అనంతరం ఖమ్మంపాడు గ్రామంలో బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో



పాల్గొన్న ఆమె పార్టీ కార్యకర్తలకు దిశానిర్ధేశనం చేసారు. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజలకు భరోసానిచ్చేవిగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఇచ్చిన హామీలు, మ్యానిఫెస్టోపై ప్రజల్లో నమ్మకం లేదన్నారు. పార్టీశ్రేణులు కార్యకర్తలు పార్టీ గ్యారెంటీలను ఇంటింటికి చేర్చి విస్తృతంగా ప్రచారాన్ని చేయాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళకాలంలో అమలుచేయని సంక్షేమపథకాలు, హామీలు,వాటివలన ప్రజలకు, నిరుద్యోగులు,యువతకు జరిగిన నష్టాన్ని వివరించాలని కోరారు. కార్యక్రమాలలో నాయకులు వేమిరెడ్డిశ్రీనివాసరెడ్డి, సూరంశెట్టి కిశోర్,చావా వేణు, పారుపల్లి విజయ్,కోటావెంకటకృష్ణ, తూమాటినవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

మధిర,అక్టోబర్17ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీ గెలుపు లక్ష్యంగా మధిర నియోజకవర్గంలో నాయకులు ప్రచారాన్ని విస్తృతం చేసారు. మంగళవారం మధిర మండలంలోని నిదానపురం, మాటూరుపేట,మాటూరు గ్రామాలలో పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డులవారీగా పార్టీ నాయకులతో సమావేశాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన సూచనలు,ఆదేశాల మేరకు గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా అన్నిపార్టీలకు చెందిన వారిని కలిసి ప్రగతినివేదికను అందచేసే పనులను నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో పదేళ్ళకాలంలో రాష్ట్రాన్ని



అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచిందన్నారు. మధిర నియోజకవర్గంలో జడ్పీఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ ద్వారా అనేక అభివృద్ధి పనులతో పాటు సంక్షేమపథకాల వర్తింపులో జిల్లాలో అగ్రబాగాన నిలిచిందన్నారు. మధిరలో బిఆర్ఎస్ అభ్యర్ధిగా కమల్‌రాజ్‌ను గెలిపించేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈసమావేశాల్లో మాజీ ఎంసిఛైర్మన్ చిత్తారునాగేశ్వరరావు, మండల బాద్యులు రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీ వాడిగా వస్తున్నా ఆశీర్వదించండి ..

## - ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్ధి పిల్లుట్ల రఘు

హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త

హుజూర్‌నగర్ అసెంబ్లీకి బిసి బడుగు బలహీనవర్గాల మద్దతుతో మీ వాడిగా వస్తున్నా ఆశీర్వదించండి అంటూ ఓజో ఫౌండేషన్ చైర్మన్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీ చేయనున్న పిల్లుట్ల రఘు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని లక్ష్మినరసింహ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదల బడుగు వర్గాలకు చేయూతనందించిన తనను గెలిపిస్తే నియోజకవర్గంల్గో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు.హుజూర్‌నగర్‌లో 30 సంవత్స రాలుగా రాజకీయాలు చేస్తున్న నాయకుల కన్నా ఎక్కువ అభివృద్ధి చేస్తానన్నారు. త్వరలో గడప గడపకు వెళ్లి ప్రజలందరినీ కలిసి తన సింహం గుర్తుకు ఓటువేయాలని కోరతానన్నారు.ఈ సమావే శంలో నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న, శివారెడ్డి, ఆవులపాటి శ్రీను, నెమ్మోజు సాయి, పిల్లుట్ల సురేష్, నక్క నరేష్,




## తహశీల్దార్ ఎదుట 18 మంది బైండోవర్..

వీణవంక, ప్రభాత వార్త:

రేపు జరుగబోయే ఎన్నికల్లో ఎన్నిక నియామవళి అనుసరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో నేర చరిత్ర గల వ్యక్తులతో పాటు బెల్ట్ షాపు యజమానులను కలుపుకుని 18 మందిని మంగళవారం మండల తహశీల్దార్ తిరుమల రావు ఎదుట హజరుపరిచినట్లు ఎస్ఐ ఆసిఫ్ విలేకరులకు తెలిపారు.

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

సైదాపూర్, ప్రభాత వార్త:

విద్యార్ధులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. సైదాపూర్ మండల కేంద్రంలోని ఆకునూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 13న కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో ఆకునూరు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. మండల కేంద్రంలో సైదాపూర్ మండల పక్షాన వాలీబాల్ ఆటను అడి అండర్ - 14 బాలుర, బాలికల విభాగంలో జిల్లా స్థాయిలో మొదటిస్థానాన్ని సాధించిన వాలీబాల్ క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఎస్ఐ జన్ను ఆరోగ్యం మాట్లాడుతూ.... జిల్లాస్థాయిలో రాణించడం అభినందనీయమని అన్నారు. తాను ఒక జాతీయ వాలీబాల్ క్రీడాకారునిగా వాలీబాల్ లో రాణించానని, క్రీడాకారులను క్రీడల కోసం ఎలాంటి సహయానికైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు. రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరచాలని క్రీడాకారులకు సూచించారు. ఆకునూర్ వ్యాయామ ఉపాధ్యాయుడు భక్త రాజ్ కుమార్ వాలీబాల్ పట్ల ఉన్న శ్రద్ధ పట్ల ఆకునూర్ విద్యార్థులు వాలీబాల్ లో రాణిస్తున్నారని అన్నారు. సెలవు దినాలలో సైతం రాజ్ కుమార్ విద్యార్థులకు వాలీబాల్ ఆటను నేర్పిస్తున్నారని, వేసవి కాలంలో సైతం వేసవి కాలం శిక్షణ శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులు వాలీబాల్ లో రాణించేలా చక్కటి శిక్షణ ఇచ్చారని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు సైతం వాలీబాల్ లో రాణిస్తున్నందుకు ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఆకునూర్ పాఠశాలలో జరిగే ప్రతి వాలీబాల్ క్రీడా కార్యక్రమాలకు రాజ్‌కుమార్ ఆహ్వానం మేరకు హజరయ్యానని అన్నారు. తనకు స్పోర్ట్స్ కోటా ద్వారానే ఎస్ఐ ఉద్యోగం లభించిందని, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకుని జాతీయ స్థాయిలో రాణించి ఉద్యోగాలు సాధించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు భక్తురాజ్ కుమార్, వాలీబాల్ క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేయాలి .. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని, పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేసి సిఎం కేసీఆర్ కు హుజురాబాద్ గెలుపును

బహుమతిగా ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ముఖ్య కార్యకర్తలను కలుస్తూ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి బిజిబిజిగా ఉన్నారు. ఎవరు అవునన్నా కాదన్నా మూడవసారి హ్యాట్రిక్ సిఎం కేసీఆర్ అని, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఉండి నియోజకవర్గంలో వేరే పార్టీ ఎమ్మెల్యే ను గెలిపించుకుంటే గత రెండున్నర సంవత్సరాలుగా ఎలాంటి పరిస్థితి ఉందో ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని గుర్తు చేశారు. తను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే 1000 కోట్ల బడ్జెట్ తో 5 సంవత్సరాలలో మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే భవిష్యత్తులో మళ్ళీ ఓటు అడుగనని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేసి హుజురాబాద్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసి కేసీఆర్ కి బహుమతి ఇవ్వాలని కార్యకర్తలని మరోసారి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, వార్డు కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, మేడిపల్లి రవీందర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## తెలంగాణ సౌత్‌జోన్ సబ్ జూనియర్ బాలుర హాకీ జట్టుకోచ్‌గా నిఖిల్

కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



ఒకటవ హాకీ ఇండియా సబ్ జూనియర్స్ సౌత్‌జోన్ జాతీయ స్థాయి పోటీలు ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకు తమిళనాడులో జరుగుతున్నాయి. తెలంగాణ బాలుర హాకీ జట్టుకు నిఖిల్ కోచ్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు తెలంగాణ హాకీ నుంచి ఆదేశాలు అందాయి. జిల్లా సీనియర్ క్రీడాకారుడిగా సుపరిచితుడైన నిఖిల్ ఉమ్మడి జిల్లాలో హాకీ క్రీడలో ఎన్ఐఎస్ పూర్తి చేసి హాకీ ఇండియా తరపున లెవల్ 1 పరీక్ష పాస్ అయిన ఏకైక క్రీడాకారుడిగా గుర్తింపు సాధించాడు. నిఖిల్ ఎంపిక పట్ల ప్రేంకుమార్, ఇమాం, సలీంఖాన్, రాజ్‌కుమార్, కృష్ణవేణి, ఈమంది గణేష్‌లు అభినందనలు తెలిపారు.

## గణేష్ టెంపుల్‌లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

కొత్తగూడెం, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం పట్టణంలోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో స్వర్ణదుర్గ అమ్మవారి శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు మంగళగౌరీ దేవిగా దర్శనమిచ్చారు. మంగళ వాయిద్యాలతో తీర్థపు బిందె, నిత్యార్చన, పంచామృత స్నపనము, పీఠార్చన, అనుష్టానములు, అమ్మవారికి ప్రీతిగా చండీ సప్తశతి హోమం, కుంకుమార్చన, చక్ర నవావరణార్చన, ఛండీ సప్తశతీ పారాయణ, దుర్గా, లక్ష్మీ, బాల అనుష్టానములు, పీఠపూజ తదితర పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

## శిక్షణా కేంద్రంలో బతుకమ్మ సంబురాలు

చండ్రుగొండ, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగల్లో బతుకమ్మ మొదటిది. ఆ పండుగను మహిళలు ఎంతో భక్తిశ్రద్దలతో నిర్వహించుకుంటున్నారు. అందులో భాగంగా మంగళవారం చండ్రుగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోడౌన్‌లో కార్మిక శాఖ నాక్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలో మహిళలందరూ కులమతాలకు అతీతంగా పూలను సేకరించి బతుకమ్మలను పేర్చారు. అనంతరం మహిళలందరూ బతుకమ్మల వద్ద ఆడిపాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుట్టు మిషన్ శిక్షణ అధికారి బేబీ మాట్లాడారు. కార్మిక శాఖ, న్యాక్ సంయుక్త ఆధ్వర్యంలో చండ్రుగొండ మండలంలోని 40 మంది మహిళలకు మూడు నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారికి శిక్షణ గుర్తింపు కార్డు అలానే కుట్టు మిషన్ ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు.



## జనహిత ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీనగర్‌కాలనీలో ఉన్న జనహిత ప్రాంగణంలో నాల్గవ రోజు నానబియ్యం బతుకమ్మసంబురాలు జరిగాయి. ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మలు ఆడారు. జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్, హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. ఆడపడుచులు ఆటపాటలతో సందడి చేశారు.

## పెళ్లిళ్ల పేరుతో యువకులను మోసగిస్తున్న ఇరువురు మహిళలు అరెస్టు

చండ్రుగొండ, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:

పెళ్లిళ్ల పేరుతో యువకులను మోసగిస్తున్న ఇరువురు మహిళలను అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు మంగళవారం చండ్రుగొండ ఎస్సై మాచినేని రవి చెప్పారు. ఎస్సై కథనం ప్రకారం... ఏపీలోని ఏలూరు జిల్లా పెదపాడు మండలం తాళ్లముడి గ్రామానికి చెందిన లక్ష్మీశ్రావణి, తిరువూరు మండలం తంగెళ్లబీడుకు చెందిన రేణుకలు కలిసి పెళ్లిళ్ల పేరుతో యువకులను మోసగిస్తూ లక్షల రూపాయలు దోచుకుంటున్న ఇరువురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. రేణుకా మ్యారేజీ బ్యూరో, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంది. లక్ష్మీశ్రావణికి 2020లో వివాహం జరిగి భర్తను వదిలేసి చెడు వ్యసనాలకు బానిసైంది. ఇరువురు మహిళలు కలిసి పెళ్లికాని యువకులను మోసం చేయడానికి అలవాటు పడ్డారు. రేణుకా పెళ్లికాని యువకులకు లక్ష్మీశ్రావణిని పెళ్లికాని యువతిలా చూపిస్తుంది. కల్లూరులో యువకుడిని పెళ్లి చేస్తామని లక్ష్మీశ్రావణిని చూపించి రూ.3లక్షలు, కొత్తూరులో రూ.2 లక్షలు, చండ్రుగొండలోని గానుగపాడులో రూ.5 లక్షలు వివాహం మాట్లాడి వారి వద్ద నుంచి రూ.4 లక్షలు తీసుకొని గత నెల 7న వివాహం చేశారు. కుటుంబ సభ్యులను కొట్టి పారిపోయారు. మంగళవారం వాహన తనిఖీల్లో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న వారిని పట్టుకొని విచారించగా అసలు విషయాలు బయటపడ్డాయి. ఇరువురిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు తెలిపారు.

## నూతన పుస్తకావిష్కరణ

పాల్వంచ, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:

ఉపాధ్యాయ ఉద్యోగాలకు పోటీపడే అభ్యర్థుల కోసం కొత్తగూడెం శాఖ గ్రంథాలయం నుంచి వచ్చిన పుస్తకాలను పాల్వంచ మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలను సీఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అందుబాటులో తీసుకొని వస్తామని చెప్పారు. అంతేకాకుండా ఐటీసీ నుంచి ఏర్పాటు చేసిన మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న డిజిటల్ లైబ్రరి అందుబాటులో ఉందని, విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, ఏర్పాటు చేస్తామన్నారు. డీఈ మురళీ, లైబ్రేరియన్ మద్దుబాబు పాల్గొన్నారు.



## ఇల్లెందు మున్సిపల్ కమిషనర్‌గా యాదగిరి

ఇల్లెందు టౌన్,ప్రభాతవార్త:



ఇల్లెందు మున్సిపల్ నూతన కమిషనర్‌గా యాదగిరి బాధ్యతలను చేపట్టారు. ఈ మేరకు నూతనం గా బాధ్యతలను చేపట్టిన కమిషనర్‌ను ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ జానీపాషా, ఫ్లోర్ లీడర్ కొక్కు నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు స్వాతి, తోట లలితశరద, సంద బిందు, చీమల సుజాత, తార, నాయకులు కడకంచి వీరస్వామి, సిలివేరు సత్యనారాయణ, రవితేజ, రవితేజ శాలువాతో సత్కరించారు.

## పార్టీ విజయం కోసం యువత ముందుకు రావాలి

- కాంగ్రెస్ బీజేపీ నీచ రాజకీయాలను ఎండగడతాం

కొత్తగూడెం, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:




గులాబీ సైనికులు ప్రజలకు, పార్టీకి మధ్య వారధిగా ఉంటూ బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కొత్తగూడెం టౌన్ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పోతురాజు రవి పార్టీ యూత్ సభ్యులకు పిలుపునిచ్చారు. ప్రజలకు ఎలాంటి సమస్యలను ఉన్నా పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జి వద్దిరాజు రవిచంద్రల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలన్నారు. ఈ సమావేశంలో సునీల్, శ్రావణ్, షారుక్, సందీప్, గౌతమ్,పి. గౌతమ్, శాంతిరాజ్, డీఎం మధు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో రెండో రజతపతకం సాధించిన దీక్షిత్

కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:



ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణలోని హనుమకొండలో జరిగిన సౌత్‌జోన్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కొత్తగూడెంకు చెందిన జర్పుల దీక్షిత్ షాట్‌పుట్‌లో 15.17 మీటర్ల దూరం విసిరి ద్వితీయ స్థానం సాధించాడు. ఇది దీక్షిత్ వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శన కనపర్చాడు. క్రీడాకారుడిని తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ సారంగపాణి, కోచ్ మల్లికార్జున్‌రావు, సుష్మాభాయ్, మాన్విత, క్రీడాకారుడిని అభినందించారు.

## అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల బ్రాహ్మణ బజార్ నందు శ్రీహనుమాన్ ఉత్సవ కమిటీ శ్రీదుర్గా దేవి నవరాత్రుల నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉప మేయర్ ఫాతిమా జోహార ముక్తా లు పాల్గొని, అమ్మవారివి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలను అందించారు. ఖమ్మం నగర ప్రజలందరికీ బతుకమ్మ పండుగ, శుభాకాంక్షలు మరియు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాజ్ పురోహిత్ సమాజ్ సభ్యులు, వి. నరేష్, కమర్థపు రవీందర్, కిరణ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# పెసువాగు నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారు

**- నలుగురు ఎమ్మెల్యేలు మారినా నేటికీ పూర్తికాని పెసువాగు ప్రాజెక్టు**

**- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**



*పాల్వంచ రూరల్, అక్టోబర్ 17 - (ప్రభాతవార్త):* మండల పరిధిలోని మల్లారం దాని చుట్టుపక్కల 8 గ్రామాలకు సాగునీరు అందించే పెసువాగు ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారని బీఎస్పీ కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ ప్రశ్నించారు. మన కొత్తగూడెం - మన కామేష్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉల్వనూరు, గంగదేవిగుప్ప, కొతనత బంజర, పాత బంజర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఓటర్లను ఓట్లు వేయాలని అభ్యర్థించారు. గ్రామస్తులతో కలిసి పెసువాగు ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 1989లో రూ.34 లక్షలు మంజూరు చేసి 33 ఏళ్లగా నలుగురు ఎమ్మెల్యేలు మారినా నేటికీ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. పెసువాగు ప్రాజెక్టునిర్మాణం పూర్తి అయితే మల్లారం, నర్సింహసాగర్, లక్ష్మీదేవిపల్లి, బంజర, గుండ్ల మడుగు తదితర గ్రామాల్లోని సుమారు ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. గిరిజనుల పట్ల వైఖరికి పెసువాగు నిర్మాణమే నిదర్శనమని అన్నారు కొత్తగూడెంలో బీఎస్పీ గెలిచిన ఆరు నెలల్లో పెసువాగు ప్రాజెక్టు పనులను పునరుద్దరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు కాటబోయిన వసుంధర, కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, బండి రమణి, కోలా మల్లికా, ముంతాజ్‌లు పాల్గొన్నారు.




## రామాలయం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పణ



*పాల్వంచ రూరల్, అక్టోబర్ 17 - (ప్రభాతవార్త):* శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెంగళరావుకాలనీ బొడ్డాయి సెంటర్‌లో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారు మంగళవారం మూడవ రోజు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా పాల్వంచలోని రామాలయ భజన మందిరం మాజీ ట్రస్టు బోర్డు సభ్యుడు, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, రాజ్యలక్ష్మీ దంపతులు ఆలయం తరపున పట్టువస్త్రాలు, పూజా సామాగ్రి తీసుకొచ్చి సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు గోపాలకృష్ణమాచార్యులు ఆలయ మంటపం మర్యాదలతో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మేడిద అశోక్, బంటి, బాబు సింగ్, రాజు, ధరావత్ కమల, మేడిద అనీత, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేద్దాం

**- పొంగులేటి, తాటి వర్గీయుల ఐక్యతారాగం**

*చండ్రుగొండ, అక్టోబర్ 17 - (ప్రభాతవార్త):* పార్టీ అధిష్టాన అభ్యర్థిగా ఎవరిని ప్రకటించినా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వర్గీయులు ఐక్యతారాగం వినిపించారు. రైతుబంధు మాజీ జిల్లా సమన్వయ కర్త అంకిరెడ్డి కృష్ణారెడ్డి ఇంట్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు, భోజ్యా నాయక్, నల్లమోతు రమణ మాట్లాడారు. ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీన అయ్యన్నపాలెంలోని లక్ష్యాగార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు దారం గోవిందరెడ్డి, సారెపల్లి శేఖర్, రుక్మిణి, సొసైటీ చైర్మన్ చెవుల చందర్‌రావు, అంతటి రామకృష్ణ, కృపాకర్‌లు పాల్గొన్నారు.



## ఎలక్షన్ కోడ్ పేరుతో ఆపివేసిన లాభాల వాటా పంపిణీ చేపట్టాలని వినతి

*కొత్తగూడెం, అక్టోబర్ 17 - (ప్రభాతవార్త):*




సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే5లో ఏరియా ఉపాధ్యక్షుడు ఆల్బర్ట్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సింగరేణిలో ఎలక్షన్ కోడ్ పేరుతో ఆపివేసిన సింగరేణి లాభాల వాటా పంపిణీ చేపట్టాలని వినతి పత్రాన్ని సంక్షేమాధికారికి అందించారు. ఈ నెల 16వ తేదీన చెల్లించాల్సిన లాభాల వాటా ఎన్నికల కోడ్ వల్ల నిలిపివేశారని, కోడ్ రాకముందే ప్రకటన చేసినలాబల వాటాను వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు.

## ఎర్రగుంట చెరువు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 17 - (ప్రభాతవార్త):*



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట చెరువును కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. పాల్వంచకు చెందిన చంద్ర వెంకటేశ్వర్లు అనే వ్యక్తి కబ్జా చేసి పట్టాదారు పాస్ పుస్తకం పుట్టించి దర్జాగా రైతుబంధు పొందుతున్నాడని, ఈ చెరువు 75 సంవత్సరాల క్రితం సీతారాం సేట్ జమలాపురం గోపాలరావు అనే వ్యక్తులు వారి వ్యవసాయ అవసరాలు నిమిత్తం 16 ఎకరాల్లో చెరువు ఏర్పాటు చేశారని, కాలక్రమేణా చెరువు కింద ఉన్న భూములను సీతారాం సేట్ బంజరు (ఎర్రగుంట) రైతులు కొనుగోలు చేశారని, ఇంటి స్థలాలు కూడా వారి వద్దనే కొనుగోలు చేసి ఊరు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కానీ ఇప్పుడు సదరు వ్యక్తి రెవెన్యూ అధికారులకు లంచం ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకం కూడా చేయించుకున్నాడని, చెరువును ఆక్రమించుకొని దర్జాగా అనుభవిస్తున్నాడని, పూర్తి విచారణ జరిపించి న్యాయం చేయాలని, చెరువు భూమిని రికవరీ చేయాలని అన్నారు.

# అధికార పార్టీలో జెడ్పీటీసీ చేరికపై భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు

**- ఎంపీ నామా, పార్థసారధి రెడ్డి సమక్షంలో చేరనున్న వెంకటరెడ్డి**

*చండ్రుగొండ, అక్టోబర్ 17 - (ప్రభాతవార్త):* అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు గెలుపు కోసం మండల అధ్యక్షుడు, నాయకుల ఆధ్వర్యంలో మండల ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీలో కల్లోలం రేపి ఆ పార్టీ సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డిని అధికార పార్టీలోకి లాక్కునే దానిలో గత కొన్ని రోజుల నుంచి ఎంపీ బండి పార్థసారధి రెడ్డి భరోసాతో అధికారం పార్టీలో లాగే ప్రయత్నాలు ఫలించాయి. అందుకు ఉదాహరణ సోమవారం చండ్రుగొండ కాంగ్రెస్ జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి కాంగ్రెస్‌తో కటీఫ్ చేసి ఆ పార్టీకి రాజీనామా చేసి జిల్లా అధ్యక్షుడికి తన రాజీనామా లేఖను



పంపించిన విషయంపాతకులకు విధితమే. తనతో పాటు మండలంలో కాంగ్రెస్ పార్టీకి కటీఫ్ చెప్పి దానిలో మండల పార్టీ ముఖ్య నాయకులతో పాటు ప్రజా ప్రతినిధులు ఉన్నట్లు వెల్లడించారు వెంకటరెడ్డి. తనతో పాటు మండలంలోని వందల సంఖ్యలో అధికార పార్టీలో చేరేందుకు మండల కేంద్రంలో రేపు జరగబోయే భారీ బహిరంగ సభకు అధికార పార్టీ నాయకులు సభ ఏర్పాట్లు నిమగ్నమయ్యారు. ఈ కార్యక్రమానికి ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. వారి సమక్షంలోనే జెడ్పీటీసీ వెంకటరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి అధికార పార్టీలోకి భారీ చేరికలు ఉంటున్నట్లు అధికార పార్టీ నాయకులు తెలిపారు.

**- రేపు జరిగే బహిరంగ సభలో అధికార పార్టీలో చేరుతున్న కొనకండ్ల:**

సోమవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నాకు అధికార పార్టీ నాయకుల నుంచి ఆహ్వానం పలికారు. ఆ పార్టీలో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి, ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మెచ్చ సమక్షంలో అధికార పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా తమతో పాటు వెంకటరెడ్డి బలగం కూడా భారీగానే చేరుతున్నట్లు వెల్లడించారు.

## ప్రాణం తీసిన ఈత సరదా

**చెక్‌డ్యాంలో పడి బాలుడు మృతి**

*పాల్వంచ క్రైం, అక్టోబర్ 17 - (ప్రభాతవార్త):* సరదాగా ఈత కొట్టాలని వెళ్లిన విద్యార్థి నీట మునిగి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. మండలంలోని వీరునాయక్‌తండాకు చెందిన ఈశ్వర్ అనే విద్యార్థి సోములగూడెం చెక్‌డ్యాం వద్ద ఈతకు వెళ్లి ప్రమాదశాత్తు బానోత్ ఈశ్వర్ (12) అనే విద్యార్థి నీట మునిగి చనిపోయాడు. దసరా పండుగ సెలవులు ఇచ్చిన నేపధ్యంలో హాస్టల్ నుంచి వచ్చిన విద్యార్థి తన స్నేహితులతో కలిసి ఈతకొట్టేందుకు వెళ్లి నీట మునిగి చనిపోయాడు. ఈ విషయం తెలియడంతో కుటుంబంతో పాటు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# నమ్మకం లేకనే గ్యారెంటీలు, వారంటీల గురించి మాట్లాడతారు





- ప్రతిపక్షాల కుట్రలు, కుతంత్రాలను ప్రజలు నమ్మరు

- వెంకట్రావ్ పగటి కలల్ని కేసీఆర్ భగ్నం చేశారు

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

చంద్రుగొండ, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:
నమ్మకం లేకనే గ్యారెంటీలు, వారంటీల గురించి మాట్లాడతారని, ప్రతిపక్షాల కుట్రలు, కుతంత్రాలను ప్రజలు నమ్మరని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. పాల్వంచలోని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వెంకట్రావ్ పగటి కలలు కంటున్నాడని, వాటిని కేసీఆర్ భగ్నం చేశారని, వనమా అంటే కేసీఆర్‌కు గౌరవం, అభిమానం, ఆయన కుటుంబాన్ని ఇంటికి పిలిపించుకొని భోజనం చేశారని, బీసీల పట్ల కేసీఆర్‌కు ప్రేమ ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. నవంబర్ 5న 80 వేల మందితో కేసీఆర్ సభను విజయవంతం చేసి వనమా గెలుపును ఖాయం చేసుకుందామని అన్నారు. వనమా చేతిలో ఘోరంగా ఓడిపోయిన జలగం వెంకట్రావ్ ఢిల్లీ, హైదరాబాద్‌లలో కోర్టు చుట్టూ తిరిగి ఏదో సాధించానని గొప్పలకు పోతే సీఎం కేసీఆర్ ఆయన పగటి కలల్ని వమ్ము చేశారని, సీనియర్ ఎమ్మెల్యే అయిన వనమా అంటే కేసీఆర్‌కు గౌరవం ఉందని అన్నారు. తాను ఇంచార్జిగా నియమితులైనప్పుడు వినపడిన ఊహాగానాలు, పుకార్లు ఉత్తి వేనని తేలిపోయిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. సంపద సృష్టించడం పేదలకు పంచడం అనే గొప్ప ఆశయంతో కేసీఆర్ ముందుకు సాగుతున్నారని అన్నారు. కొత్తగూడెం మండలం, పట్టణం, సుజాతనగర్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే వనమాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్, పురుషోత్తంరావు, కొత్వాల శ్రీనివాసరావు, రాంబాబు, వాసుదేవరావు, కాసుల వెంకట్, జేవీఎస్ చౌదరి, రాజుగౌడ్, హనుమంతరావు, రజాక్, బత్తుల వీరయ్య, సోమిరెడ్డి, కొల్లు పద్మ తదితరులు పాల్గొన్నారు.



## 3వ రోజు గజలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మవారు

-సామూహిక కుంకుమ పూజలు నిర్వహించిన మహిళా భక్తులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవ ప్రయుక్త విజయదశమి శ్రీరామాయణ పారాయణ మహోత్సవాలు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ శరన్నవరాత్రి మహోత్సవాల్లో దేవస్థానం ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ సన్నిధిలో అమ్మవారు అష్టలక్ష్మి అవతారాలలో భక్తులకు దర్శనమిస్తారు. కాగా మంగళవారం మూడవ రోజు అమ్మవారు గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ వేదపండితులు మాట్లాడుతూ .. సంతానలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం వలన సంతాన భాగ్యంతో పాటు విద్యాబుద్ధులు కూడా అందుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు శ్రీలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో అభిషేకం, ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు దేవస్థాన ఆవరణలోని చిత్రకూటమండపంలో సామూహిక శ్రీరామాయణ పారాయణము, మధ్యాహ్నం 3.30 గంటల నుండి 5 గంటల వరకు శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన, సాయంత్రం 5.30 గంటల నుండి 7 గంటల వరకు విశేష దర్బారు సేవ, నివేదన మహామంత్రపుష్పము ప్రసాద గోష్టి, 7 గంటల నుండి 8.30 గంటల వరకు చిత్రకూట మండపంలో శ్రీరామయాణ ప్రవచనము నిర్వహించారు. రాత్రి 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు శ్రీ స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారు

-ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన కేసిఆర్‌ను తెలంగాణ ప్రజలు నమ్మరు

-భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య



భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాచలంలోని సుందరయ్యనగర్ కాలనీకి చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం తీసుకువచ్చిన ఆరు హామీలకు ఆకర్షితులై భద్రాచలం శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య సమక్షంలో మంగళవారం చేరారు. కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బలబద్ర మణికంఠ, మహిళా కాంగ్రెస్ నాయకులు రూపాదేవి, శిల్పలు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా సుందరయ్యనగర్ కాలనీకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు ఇచ్చే ఆరు హామీల గురించి వారికి వివరించగా, కాంగ్రెస్ పార్టీ హామీలు నిజంగా వారికి ఉపయోగకరమైనవని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి నిర్ణయం తీసుకున్నట్లు పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొదెం వీరయ్య మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ళ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ హామీ కూడా నెరవేర్చలేకపోయిందని, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి రూ.3,016లు ,డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఏ హామీని కూడా నెరవేర్చలేదని, ముఖ్యంగా రాష్ట్రంలో చివరి ప్రాంతమైన భద్రాచలానికి తీవ్ర అన్యాయం చేశారని, ఆంధ్రాలోకి వెళ్ళిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేయమని అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసిఆర్‌ను అడిగినా ఆ విషయాన్ని ఆయన పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. వీరి పదేళ్ళ తరబడి భద్రాచలం ప్రాంతంకు ఒక్క పదేళ్ళ అభివృద్ధిలో వెనుకబడి పోయిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెంది భద్రాచలానికి జరిగిన అన్యాయాన్ని గ్రహించి ప్రజలు కాంగ్రెస్ పార్టీ అయితేనే ప్రజల అభ్యున్నతికి, భద్రాచలం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ చేరికల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ డిపార్టుమెంట్ చైర్మన్ చింతిరేల రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు నాగ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాస్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గం అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చింతిరేలా సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదారి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## కృష్ణసాగర్ ఆర్ఐటీఐలో అప్రెంటీస్ షిప్ మేళా విజయవంతం




బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
బూర్గంపహాడ్ మండలంలోని కృష్ణసాగర్ ఆర్ఐటీఐ కళాశాలలో అప్రెంటీస్ షిప్ మేళా విజయవంతంగా జరిగింది. ఈ మేళాకు ముఖ్యఅతిథులుగా మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ప్రభాకర్, కొత్తగూడెం ఐటీఐ ట్రైనింగ్ ఆఫీసర్ బి.రవీందర్‌రెడ్డిలు హాజరయ్యారు. ప్రీమియం సోలార్ ఎనర్జీ లిమిటెడ్, హైద్రాబాద్, ఫిమాకేమ్ ఇండియా లిమిటెడ్ లక్ష్మీపురం, శ్రీలక్ష్మీనరసింహ ఇంజనీరింగ్ వర్క్స్, కొత్తగూడెం కంపెనీలు పాల్గొన్నారు. ఈ మేళాలో అన్ని ట్రేడ్స్ కలిపి 98 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 59 (ఎలక్ట్రీషియన్ 42 మరియు ఫిట్టర్ 17) మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డి.చంద్రమోహన్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్స్ టీ.ధర్మాచారి, జీ.వెంకటేశ్వరరావు అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ ఎం.రవికుమార్, ఆఫీసు సిబ్బంది జీ.కూశయ్య, కే.సరిత, సీ.హెచ్.మురళి పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్

**ఖమ్మం,అక్టోబర్ 17, ప్రభాతవార్త ః** నూతన కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు మంగళవారం వినూత్నంగా జరుపుకున్నారు. రాబోయే శాసనసభ సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బతుకమ్మ సంబురాల్లో స్వీప్ ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగంపై నినాదాలు, ప్లె కార్డులు బతుకమ్మల వద్ద ప్రదర్శిస్తూ, ఓటుకు సంబందించిన పాటలు పాడుతూ కలెక్టరేట్ మహిళా అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు, సీడీపీవోలు, బతుకమ్మ పాటలు పాడి ఆడారు. ఈ వేడుకలలో కలెక్టర్ మాట్లాడుతూ..... దేశమంతా పండుగలా వస్తున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. డబ్బు, ఏలాంటి ప్రలోభాలకు లోంగకుండా నైతికతతో ఓటు వేయాలన్నారు. సీ విజిల్ యాప్ పై పెద్దఎత్తున ప్రచారం చేపట్టి, యువత, విద్యావంతుల్లో అవగాహన కల్పించాలని, సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. డబ్బు ప్రబావం లేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టే సామాజిక బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మదుసూదన్ నాయక్, ఖమ్మం మున్సిపల్ కమీసనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఆర్డీవోలు జి గణేష్, అశోక్‌చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, డీడబ్ల్యువో సుమ, డీఆర్డీవో విద్యాచందన, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# అమ్ముడు పోయే వాళ్ళని ఓడించండి

### -సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు



**చర్ల, ప్రభాతవార్త :** పదవుల కోసం డబ్బు కోసం అమ్ముడుపోయే నాయకులను ఓడించాలని నిరంతరం ప్రజల కోసం పనిచేసే సీపీయంను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కుర్నపల్లి బోధనెల్లి పంచాయతీలో వివిధ గ్రామాల్లో పార్టీ నాయకులు పర్యటించి గ్రూప్ మీటింగ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. బీఆర్ఎస్, బిజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఓటర్లను సరుకుల్లాగా మార్చుతున్నారని, డబ్బు సంచులతోటి కొనుగోలు చేయాలని తపన తప్ప వారికి ప్రజా సేవ అనే లక్ష్యం లేదని పేర్కొన్నారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చిన వ్యాపారస్తులే నేడు భద్రాచలం నియోజకవర్గంలో ప్రజాప్రతినిధిగా గెలవాలని అనేక రకాల వక్రమార్గాలను అనుసరిస్తున్నటువంటి వాటన్నింటిని ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ ప్రజల యొక్క అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ప్రజల రోజు వారి కష్టసుఖాల్లో అండగా ఉండే సీపీయంను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదని సీపీయం పేర్కొన్నారు. పదేళ్ళ పదవులు అనుభవించిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు గ్రామాల్లోకి వచ్చి అభివృద్ధి చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. సీపీయం ప్రజా ప్రజాప్రతినిధులు ఉన్న కాలంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు సాధించడంలో సఫలం అయ్యారని పేర్కొన్నారు. నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచడం అందుకు అనుగుణంగా నిధులు సాధించడంలో సీపీయం ప్రజా ప్రతినిధులను ఆదర్శవంతంగా వ్యవహరించాలని అందుకే మళ్ళీ సీపీయం అభ్యర్థిని నియోజకవర్గంలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పూటకో పార్టీ మారుతూ ఊసరవెల్లి రంగులు మార్చినట్టుగా పార్టీలు మార్చే నాయకులు డబ్బు కోసం, పదవి కోసం అమ్ముడుపోయే నాయకులు వల్ల నియోజకవర్గం యొక్క ప్రతిష్ఠ దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఓట్లు వేసిన ప్రజలను నియోజకవర్గ అభివృద్ధిని వారి స్వార్థం కోసం అమ్ముకుంటున్న నాయకులను ఓటు హక్కు ఆయుధం ద్వారా ఓడించాలని, సీపీయంను గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమ ంలో నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే.బ్రహ్మా చారి, మండల కార్యదర్శి కారం నరేష్, జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్, మండల నాయకుడు సాంబశివరావు, సోడి నాగేశ్వరరావు కుర్నపల్లి మాజీ సర్పంచ్ సీపీయం సీనియర్ నాయకులు కణితి సర్రయ్య బోధనెల్లి సర్పంచ్ మడివి సంధ్య, సీపీయం నాయకులు సాంబ శివరావు, బందెల చంటి, సురేందర్, ఇర్పా సర్వేశ్వరరావు, మడివి నాగేష్, వర్స రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై ప్రచారం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలపై దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కంగాల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోడి చంటి ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న ములకనాపల్లి గ్రామ శివారులో ఉన్న కొత్తగుంపులో ఈ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని, సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతాయని, వారు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీ పథకాలపై ఆదివాసీలకు వివరించారు. భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను రెండవ సారి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సోడి సందేశ్వరరావు, సున్నం భద్రం, కొంద్రు దుర్గారావు, కుంజా మల్లేష్, కొంద్రు రామచంద్రయ్య, తుర్రం సురేష్, తదితరులు పాల్గొన్నారు.






## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న : ఆర్జేసీ కృష్ణ

**ఖమ్మం,అక్టోబర్ 17, ప్రభాతవార్త ః** దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలోని బుర్హాన్‌పురం ప్రాంతంలో గల మేకల సంగయ్య విధిలో అమ్మవారి మండపం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదానం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్‌బిఐటీ, ఆర్జేసీ విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ అతిథిగా హాజరై అన్నదానం ప్రారంభించారు. తొలుత ఆయన స్థానిక పెద్దలు, మండపం నిర్వాహకులతో కలిసి అమ్మవారి నిర్వహకులతో కలిసి అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అమ్మవారి దయ అందరిపై ఉండేలా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకల రామయ్య, మేకల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల గ్రామస్తుడికి డాక్టరేట్



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::** దుమ్ముగూడెం మండల పర్ణశాల గ్రామానికి చెందిన ముక్కెర రామమోహన్‌రావు అనే వ్యక్తికి డాక్టరేట్ (పీహెచ్‌డీ) లభించింది. హైద్రాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి అర్థశాస్త్ర విభాగంలో డాక్టరేట్ పొందారు. వరంగల్ జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలు మహిళల్లో ఉద్యమిత్వం ఒక పరిశీలన అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర విభాగం ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో పీహెచ్‌డీని పూర్తి చేశారు. పాఠశాల ప్రాథమిక విద్యను పర్ణశాల గ్రామంలో ఇంటర్, డిగ్రీను భద్రాచలం ప్రభుత్వ కళాశాలలో, ఎంఏ, బీఈడీ, ఎల్ఎల్‌బీ, ఉస్మానియా యూనివర్సిటీలో అభ్యసించాడు. రామ్మోహన్‌రావు ప్రస్తుతం కరీంనగర్ జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. ఏజెన్సీలోని పర్ణశాల గ్రామానికి చెందిన మోహన్‌రావుకు డాక్టరేట్ లభించడంతో పర్ణశాల గ్రామస్తులతో పాటు పలువురు దుమ్ముగూడెం వాసులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## నకిలీ ఎస్సీ సర్టిఫికేట్‌లు రద్దు చేయాలి

### -బీసీసీలుగా ఉన్న క్రిస్టియన్‌లకు ఎస్సీ సర్టిఫికేట్‌లు మంజూరుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::** దుమ్ముగూడెం మండలంలో బీసీసీలుగా ఉన్న క్రిస్టియన్‌లు ఎస్సీ సర్టిఫికేట్‌లు దొడ్డి దారిన ఎస్సీ సర్టిఫికేట్‌లను తీసుకుని ప్రభుత్వ పథకాలను అనుభవిస్తున్నారని, నిజమైన దళితులకు అన్యాయం జరుగుతుందని, దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదు చేశారు. దుమ్ముగూడెం మండలంలో నాలుగు నెలల కాలం నుండి సుమారు 200ల మంది క్రిస్టియన్‌లకు ఎస్సీ మండల రెవెన్యూ కార్యాలయంలో ఎస్సీ సర్టిఫికేట్‌లను మంజూరు చేశారని, దీనిపై విచారణ చేసి మంజూరు చేసిన సర్టిఫికేట్‌లను రద్దు చేయాలని ఆయన గ్రీవెన్స్ డేలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రేగుబల్లి గ్రామంలో క్రిస్టియన్ సంఘ పేదలకు వారి కుటుంబసభ్యులకు ఎస్సీ సర్టిఫికేట్‌లు మంజూరు చేయడం దారుణమని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు.




# ఎలక్షన్ కోడ్ వలనే లాభాల వాటా చెల్లింపు నిలుపుదల

**-పనిలేని సంఘాలు పనికిమాలిన మాటలు మానుకోవాలి**

**-టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ వి.ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17 :*



ఎలక్షన్ కోడ్ వలనే ఈ నెల 16న చెల్లించే లాభాల వాటా నిలుపుదల చేసినట్లు సింగరేణి కార్మికులు నిరుత్సాహ పడవద్దని టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం ఏరియాలోని పీకే ఓసీ-2 నందు జరిగిన గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. పండగలోపే లాభాల వాటా చెల్లింపుకు టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా చొరవ తీసుకుని కృషి చేస్తున్నారని అన్నారు. కొందరూ అవగాహన లేమితో కార్మికులను అయోమయానికి గురి చేస్తున్నారని అటువంటి కార్మిక సంఘాల మాటలు నమ్మరాదని అన్నారు. ఎలక్షన్ కోడ్ నెపంతోనే లాభాల వాటా చెల్లింపు తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందని అంతే తప్ప సంస్థలో డబ్బులు లేక కాదని అన్నారు. పని లేని సంఘాలు పనికిమాలిన మాటలు మాట్లాడటం మానుకోవాలన్నారు. పండగలోపే లాభావాల వాటా ఇప్పించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజీ, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, బానోతు కృష్ణ, అశోక్, కృష్ణ, రమణ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఇచ్చిన హామీలు నెరవేరలేదు

**-ఈ నెల 20 సీపీఐ జనరల్ బాడీ సమావేశం జయప్రదం చేయాలి**

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17 :*



ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేరలేదని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి అన్నారు. ఆయన మంగళవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని ఇచ్చిన హామీలు అర్హులకు అందలేదన్నారు. ఈ నెల 20న మణుగూరు సీపీఐ కార్యాలయంలో మండల, పట్టణ సీపీఐ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహనరావు, దుర్గ్యాల సుధాకర్, తోట రమేష్, అక్కి నర్సింహారావు, కుటుంబరావు, సత్యనారాయణ, రాజబాబు, వీరయ్య, నాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17 :*



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి కాలువల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన మంగళవారం విజయనగరం గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. తొలుత జ్వరపీడితులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, పుష్పరాణి, రాంప్రసాద్, శైలజా, రవి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతలకు సువిధలో అప్లై చేసుకోవాలి

**-మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17 :*



పినపాక నియోజవకర్గంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏ అనుమతి కావాలనుకున్న సువిధలో ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. వాహనాలు, మీటింగ్‌లు తాత్కాలిక పార్టీ కార్యాలయాలు, ప్రచారానికి సంబంధించిన అన్ని ఎన్నికల పనులకు అనుమతులు సువిధ పోర్టల్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. పినపాక నియోజకవర్గంలోని రాజకీయ ప్రతినిధులు ఏ అనుమతి కోసమైనా సువిధలో అప్లై చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అన్నింటా అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-మాజీ ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 17 :*



అన్నింటా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని సాంబాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. హైదరాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్స్, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డ్స్ గురించి ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని అధికారంలోకి రానున్నది కాంగ్రెస్ పార్టీ అని అన్ని హామీలు నెరవేర్చుతామని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీల్లో నగదు పట్టివేత

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ఎన్నికల తనిఖీల్లో భాగంగా మంగళవారం కరకగూడెం పోలీసులు లక్షా 28 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రాజారామ్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో కరకగూడెం శివారులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రఘునాధపాలెం గ్రామానికిన చెందిన చందా నరసమ్మ అనే మహిళ ఎలాంటి రశీదు లేకుండా లక్షా 28 వేలు తరలిస్తుండగా పట్టుకుని సీజ్ చేసి ఎఫ్ఎస్‌టి కి అప్పగించి పంచనామ నిర్వహించి రశీదు ఇచ్చినట్లు తెలిపారు.నగదు బంగారం తీసుకెళ్లేవారు తప్పకుండా వాటికి సంబంధించిన ఆధారాలు చూపించాలని ఎస్ఐ తెలిపారు.

## పాముకాటుకు గురైన వ్యక్తిని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

*అశ్వాపురం,అక్టోబర్17,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని కళ్యాణపురం పంచాయతీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బానోత్ చంద్రు పాము కాటుకు గురై మణుగూరు ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మంగళవారం హాస్పిటల్‌కు వెళ్ళి బాధితుడ్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.బాధితుడ్ని పరామర్శించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, గజ్జెల లక్ష్మారెడ్డి,చిలకా వెంకటరామయ్య,లంకెల రమేష్, మంగళగిరి రామకృష్ణ వున్నారు.

## భద్రాచలం ఎమ్మెల్యే పొదెంను కలిసిన కాంగ్రెస్ నాయకులు

*అశ్వాపురం,అక్టోబర్17,ప్రభాతవార్త.*



కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం భద్రాచలం అసెంబ్లీ టికెట్‌ను రెండవసారి ప్రస్తుత ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు కేటాయించడపట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పొదెంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పొదెం సేవలను గుర్తించి రెండవసారి టికెట్ కేటాయించారని,రెండవసారి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో అశ్వాపురం మండల అధ్యక్షులు ఒగ్గుగంటి భిక్షమయ్య,బూర్గంపాడు బ్లాక్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసు, బూర్గంపాడు మండల ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు బట్టా విజయ్‌గాంధీ,రాగి అరుణాచారి, సుధాకర్‌రెడ్డి తదితరులున్నారు.

## లాభాల వాటా చెల్లింపులకు ఎన్నికల కోడ్ వర్తింపజేసే లెటర్ బహిరంగం చేయాలి

*కొత్తగూడెం, అక్టోబర్ 17 - ప్రభాతవార్త:*

లాభాల వాటా బోనస్ చెల్లింపులు నిలిపివేయాలని ఎలక్షన్ కమీషన్ సింగరేణి యాజమాన్యానికి జారీ చేసిన ఆర్డర్ కాపీని కార్మికుల ముందు పెట్టాలని బీఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కూడా ఎన్నికలు తెలంగాణ రాష్ట్రంతో పాటు నిర్వహిస్తున్నారని, ఆ రాష్ట్రంలో సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్ బొగ్గు గనుల్లో కార్మికులు పనిచేస్తున్నారని, ఆ కార్మికులకు పీఎల్ఆర్ బోనస్ చెల్లింపులకు ఎన్నికల కోడ్ అడ్డంకులు లేదని, తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు అడ్డంకులు వచ్చిందో తెలియజేయాలన్నారు. యాజమాన్యం కార్మికులకు లాభాల వాటా రూ.711.18 కోట్లు ఈ నెల 16వ తేదిన చెల్లిస్తున్నట్లు ఈ నెల 4వ తేదిన సర్క్యులర్ జారీ చేసిన యాజమాన్యం గత నెల 26వ తేదిన లాభాల్లో 32 శాతం ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ప్రకటించారన్నారు. కాబట్టి ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికల ప్రకటన రాకముందు ప్రభుత్వం లాభాల్లో వాటా ప్రకటించిందని, ఇది కార్మికుల కష్టార్జితం, రాష్ట్రం ప్రభుత్వం నుంచి ఇచ్చే సొమ్ము కాదని అన్నారు. వెంటనే కార్మికులకు లాభాల బోనస్ చెల్లించాలని ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ డిమాండ్ చేశారు.

## ప్రశాంత్‌కు సన్మానం

*ఆళ్లపల్లి అక్టోబర్17ప్రభాతవార్త:*

మండలకేంద్రంలో కానిస్టేబుల్ ఉద్యోగం సాదించిన నరెడ్ల ప్రశాంత్‌ను చూసి నేటి యువత ఆదర్శం కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు రేసు ఎల్లయ్య అన్నారు.సీపిఐ పార్టీ నాయకులు ప్రశాంత్ తల్లితండ్రులకు నరెడ్ల శ్రీను-విజయ దంపతులకు బట్టలు పెట్టి ఘణసన్మానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ యువత చెడు మర్గంలో వెల్లకుండా తల్లి తండ్రి సమరక్షణలో ఉండి మంచి భవిష్యత్తుకోసం ప్రశాంత్ ఉద్యోగం పాదించిన విదంగానే మీరు ఆ మార్గంలో వెల్లి మంచి భవిష్యత్తులలో నిలబడాలని వారన్నారు. నరెడ్ల రాంబాబు,సురేందర్, బోడకుంటభిక్షం,సయ్యద్,యూనిస్ శివ,శ్రీరాం సమ్మయ్య,నరెడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్

*కేతేపల్లి, అక్టోబర్ 17, (ప్రభాతవార్త):*

కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన 200 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో తిరుగుడు జానకి రాములు (మాజీ సర్పంచ్) బట్టు సత్తయ్య, పుణ్యమూర్తి లింగయ్య, మన్నెం దుర్గయ్య, తిరుగుడు మల్లయ్య, తిరుగుడు శ్రీనివాస్, మన్నెం జితేందర్ బెల్లి వీరయ్య, చింతకాయల నాగరాజు, తిరుగుడు చంద్రయ్య, నన్ను సైదులు, బట్టు సైదులు, మండల పరమేష్, మేడబోయిన నరేష్, నల్లమద శ్రీనివాస్, మండల శివ, తిరుగుడు రంజిత్, తిరుగుడు నాగరాజు, మద్దెపూరి సోమయ్య, నల్లమద భద్రయ్య, నల్లమద భిక్షం, నల్లమద ఉపేందర్, తిరుగుడు గిరిధర్, తిరుగుడు శివ, ఎల్లబోయిన ఉమేష్, తిరుగుడు జగన్, మంగపండ్ల రమేష్, మంగపండ్ల కిరణ్, మంగపండ్ల శ్రీకాంత్ బట్టు కృష్ణా, తిరుగుడు రాజశేఖర్, తిరుగుడు భరత్, చింతకాయల ప్రవీణ్, చింతకాయ దయాకర్, సింగం చరణ్, నల్లమద ఉపేందర్, బెల్లి నరేష్, బెల్లి హరీష్, బెల్లి విష్ణు, మన్నెం జ్ఞానేశ్వర్,మన్నెం రమేషన, మన్నెం సురేష్, మల్లిఖార్జున్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం : ఎంపి ఉత్తమ్

*గరిడేపల్లి, అక్టోబర్ 17 (ప్రభాతవార్త)*

మండలంలోని వెలిదండ గ్రామంలో ఎంపి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమక్షంలో మంగళవారం పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెలిదండ గ్రా మానికి చెందిన చెనగాని సాంబయ్య ఆధ్వర్యంలో 33 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి తెలిపారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన చెనగాని సాంబయ్య, చెనగాని రామయ్య, ఎలుగురి నర్సింహారావు, శాంకూరి సూరయ్య, దూదిపాల వెంకన్న, అనంతు లింగయ్య, చెనగాని తిరపయ్య, చెనగాని అర్జున్, పుల్లేమళ్ల సైదులు, గండు కనకయ్యతో పాటు 33 కుటుంబాలకు చెందిన నాయకులు, కార్యకర్తలను ఎంపి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన విధానాల తో విసిగి కాంగ్రెస్‌పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ స్కీంలు ఖచ్చితంగా అమలుచేస్తామని తెలిపారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలోలేరని, వచ్చే ఎన్నికల్లో కాం గ్రెస్‌పార్టీ అధికారంలోకి రావటం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, గుండు రామాంజి, ఎరగాని నాగన్న, మూలగుండ్ల సీతారాంరెడ్డి, విజయ , చాంద్‌పాషా, బాల్గూరి సందీప్, గుండు వీరస్వామి, కందుల వెంకటేశ్వర్లు, సాంబయ్య, అంజయ్య, చారీ, లింగయ్య, ఓంకార్, అంజయ్య, రఘు, వీరప్రసాద్, కోటేశ్వరరావు, మట్టయ్య, కామళ్ల కిరణ్, నర్సింహారావు, వెంకన్న, నాగరాజు, రామారావు, సురేష్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడుమకాల్వ మేజర్లకు నీళ్లు బంద్

### - తూములను మూసివేసిన ఎన్ఎస్‌పి అధికారులు

*గరిడేపల్లి అక్టోబర్ 17 (ప్రభాతవార్త)*

ఆయకట్టులో సాగర్ ఎడుమ కాల్వ పరిధిలో ఉన్న అన్ని మేజర్లకు సాగునీటి విడుదలను నిలిపివేశారు. ఎడుమ ప్రధాన కాల్వ వద్ద ఉన్న మేజర్ల తూములను ఎన్ఎస్ పి అధికారులు మంగళవారం మూసివేశారు. ప్రస్తుతం సాగర్ ఎడుమ ప్రధాన కాల్వ ద్వారా ఖమ్మం జిల్లాకు సాగునీరు సరఫరా జరుగుతుంది. బుధవారం సాగర్ ఎడుమ కాల్వ హెడ్ రెగ్యులేటర్ కూడా మూసివేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నట్లు తెలిసింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాగర్ ఎడుమ కాల్వకు నీటిని నిలిపివేస్తున్నట్లు తెలిసింది. మంగళవారం రోజు వార్త దినపత్రికలో సాగర్ నీరు నిలుపుదల అనే శీర్షికన ప్రచురితమైన విషయం విదితమే. వార్తలో ప్రచురితమైన కథనం ప్రకారం అధికారులు సాగర్ నీటిని అన్ని మేజర్లకు నిలిపివేశారు. నీటి నిలుపుదలతో రైతాంగం కొంతమేరకు ఆందోళన చెందుతుంది.

మరో వారం రోజులు నీటి సరఫరా జరిగితే చివరిభూములకు సైతం సాగునీరు అందేదని దీంతో వేసిన అన్ని పొలాలు గట్టెక్కేవని తెలిపారు. ఇంకో నాలుగురోజుల పాటు సాగర్ నీరు వస్తుందని ఆశపడిన రైతులు సాగర్ నీరు బందు కావటంతో మళ్లి ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి పెట్టారు. దాదాపు అధికశాతం పొలాలు ప్రాణం పోసుకున్నాయని, నీటి విడుదల కంటె ముందు సరిగ్గా నీరందని పొలాలు మాత్రం పూర్తిగా ఎండిపోయాయని పలువురు రైతులు తెలిపారు. మరో పది రోజులయి తే ఎగువ భూములలో వేసిన వరిపంటలు కోతకు వస్తాయని, చివరి భూముల పరిస్థితి మళ్లి ఆందోళనకరంగా మారిందన్నారు. కరెంటు ఇబ్బంది లేకుండా వస్తే మోటర్ల, బోర్ల సహాయంతో పొలాలకు నీరందించుకుంటే కొంతమేరకైనా పొలాలు బయటపడుతాయని రైతులు తెలిపారు.

## శరన్నవరాత్రి పూజల్లో ఎమ్మెల్యే



*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):*

దుర్గా దేవవి శరన్నవరాత్రి పూజల్లో ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ పాల్గొన్నారు. మంగళవారం స్థానిక జేకే యూత్ ఆధ్వర్యంలో జేకే గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన మండపంలోని దుర్గా మాత ను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మహిమాన్విత శక్తిగల అమ్మవారి ఆశీస్సు లు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. 9రోజుల పాటుఎంతో భక్తి శ్రద్ధలతో పాటు నిర్వహించే పూజా కార్యక్రమాలతో ఇల్లెందు ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లుతారని అన్నారు. అంతేకాకుండా దుర్గాదేవి ప్రతిమ నిమిత్తం రూ.30వేలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ దిండిగా రాజేందర్, కౌన్సిలర్ జేకే శ్రీను, పోశం, జి.రవి, చాంద్‌పాష, రాము, ముత్తయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం

## జమ్మిగ్రౌండ్‌లో ఘనంగా చేద్దాం



*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):*

అనాదిగా దసరా ఉత్సవాలను ఇల్లెందులో మైసూర్‌ను తలపించే విధంగా నిర్వహించుకుంటూ వస్తున్నామని అటువంటి ఆచారాన్ని కొనసాగిద్దామని జమ్మి గ్రౌండ్‌లోనే నిర్వహించాలని దసర ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షులుమాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఏక్తాహౌజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలను సేకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దసరా ఉత్సవాలంటేనే ఇల్లెందు పేరు రాష్ట్ర వ్యాప్తంగా మార్మోగిపోయేదన్నారు. అలాంటిది గతేడాది సింగరేణి గ్రౌండ్‌లో ఏర్పాటు చేయడంతో ప్రజల్లో అసహనం ఏర్పడిందన్నారు. దసరా ఉత్సవాలను ఇల్లెందు జమ్మి గ్రౌండ్‌లో నిర్వహించడవంవల్ల ఇల్లెందు పరిసర ప్రాంత ప్రజలు జమ్మిపూజ నిర్వహించుకుని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి కుటుంబ సమేతంగా సంబురంగా గడిపేవారన్నారు. అలాంటిది వేరే చోట వేడకలను జరపడం వల్ల ఇల్లెందు ప్రాంతానికే అరిష్టంగా మారనుందనిపలువురు పెద్దలు తనతో చెప్పడం జరిగిందన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున దసరా ఉత్సవాలను నిర్వహించే బాధ్యత తీసుకోవడంతో రూ.30 లక్షలు ఖర్చువేసి వేడుకలను అంబురాన్నంటే నిర్వహిస్తానని తెలిపారు. ప్రజాభీష్టం మేరకు మాజీ ఎమ్మెల్యేఈ ఒక్కసారి అవకాశం కల్పించాలని అవసరైతే ఎమ్మెల్యే, ఫాస్టర్ కాళ్లుమొక్కేందుకైన సిద్దంగా ఉన్నట్టు తెలిపారు.




## ప్రజాపంథా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుంది : శాంతయ్య



*గుండాల, అక్టోబరు 17 (ప్రభాతవార్త) :*

ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలతో సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా ఎల్లప్పుడూ ముందుంటుందని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని మండల కార్యదర్శి కొమరం శాంతయ్య అన్నారు. మండల పరిధిలోని గుండాల గ్రామ పంచాయితీ పోతిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మొకాళ్ళ ఆజాద్ ప్రజాపందా పార్టీలో మంగళవారం చేరారు. మండల కార్యదర్శి కొమరం శాంతయ్య పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపందా రాజకీయ విధానాలు నచ్చి ఆజాద్ లాంటి అనుభవం కలిగిన నాయకుడు పార్టీలో చేరడం హర్షించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మండలంలో బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. అందరం కలిసి కట్టుగా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలతో ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈసం శంకర్, ఈసం చంద్రయ్య, పివైఎల్ రాష్ట్ర నాయకులు వాంకుడోత్ అజయ్, తెల్లం రాజు, సనప కుమార్, కోడూరి జగన్, ఈసం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ నాకే వస్తుంది

*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):*



ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకే అధిష్టానం సీటు కేటాయించనుందని లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీస్ అధినేత్రి ప్రవంతి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవాం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గడిచిన 25సంవత్స రాలుగా ఇల్లెందు ప్రాంత ప్రజలకు సుపరిచితు రాలినని తనకు ప్రజల మద్దతు తనకే ఉందని ధీమా వ్యక్తం చేశారు. తమ తాతల కాలం నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నామన్నారు. గడిచిన ఎన్నికల్లో సైతం పోటీలో ఉన్నప్పటికీ పార్టీ సీటు కేటాయించకపోవడంతో ఎన్నికల బరిలోనుంచి దూరంగా ఉండాల్సి వచ్చిందన్నారు. ఈ దఫా టికెట్ రావడం ఖాయమని ఎన్నికల్లో గెలుపు సైతం తనదేనన్నారు. గిరిజన బిడ్డగా ఇల్లెందు ప్రాంత అభివృద్ధికి ప్రజల మద్దత్తు కోరుతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో గ్యాస్ ఏజెన్సీ ద్వారా గడపగడపకు తెలిసిన బిడ్డగా ఎన్నికల్లో ప్రత్యేకంగా తాను పరిచయంచేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. తనకు ప్రజల మద్దత్తు పూర్తిగా ఉందని ప్రచారానికి వెళ్లిన ప్రాంతాల్లో మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరికః ఎమ్మెల్యే భగత్

*హాలియా, (ప్రభాతవార్త, అక్టోబర్ 17:*

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి మండలం చక్కోళతండా, త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామాల నుంచి పలువురు కాంగ్రెస్ , వివిధ పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పార్టీలో చేరిన వారిలో కుర్ర దత్తునాయక్, కుర్రా రాములు, గణేష్, రమావత్ తులస్య, బాలు, రమావత్ బలరాం, చీనా, కుర్ర బాలు, సుధాకర్, ఇరుగు సైదులు, రావులపాటి బిక్షం, కలకొండ మల్లయన, కలకొండ వేణులు ఉన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, అవిరెండ్ల సైదులు, బిక్యానాయక్, స్వప్నపురుషోత్తం, హరినాయక్, బాబూరావు, బాలునాయక్, వజ్జ సోమయ్య, మేదరి పెదవెంకయయ, మేదరి సైదులు, ధర్మారపు వెంకన్న, మేదరి రవి, నాగరాజు, తిరుపతయయన, బాలకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పకడ్బంధీగా నిర్వహించాలి

## - మన ఊరు-మన బడి పనులపై ఆగ్రహం-పోలింగ్ బూత్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:** మరికొద్ది రోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బంధీగా నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా నియోజకవర్గ స్థాయి అధికారులను ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా మంగళవారం ఆమె మండల కేంద్రం అశ్వారావుపేటలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ముస్లిం మైనార్టీ పాఠశాలలో గల ఎన్నికల బూత్‌లను స్వయంగా పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులతో అక్కడి మౌలిక సదుపాయాలు, త్రాగునీటి వసతి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బాలికల పాఠశాలలో మరుగుదొడ్లను, మన ఊరు మన బడి పనులను ఆమె పర్యవేక్షించారు. అక్కడ ఉన్న అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించి స్థానిక పాఠశాల హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ఉందని కనీస వసతులపై కూడా ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించడం లేదని అసహనానికి లోనయ్యారు. మన ఊరు మన బడి పనులలో భాగంగా ఎక్కడా ఏ దశలోనూ పని పూర్తి కాలేదని ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తున్నప్పటికి పూర్తి స్థాయిలో పనులను చేయించుకోవడంలో ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం లేదని అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వేతనాన్ని తక్షణమే నిలిపి వేయాలని ఎంఇఓను ఆదేశించారు. అదే విధంగా మన ఊరు మనబడికి సంబంధించిన సమగ్ర నివేదిక తనకు స్వయంగా సమర్పించేంత వరకూ నిధులను ఎట్టి పరిస్థితుల్లోనూ విడుదల చేయనని అన్నారు. మన ఊరు మన బడికి సంబంధించిన పాఠశాలల్లో ముఖ్యంగా వాటిల్లో ఎన్నికల బూత్‌లు ఉన్న పాఠశాలల్లో తప్పని సరిగా ఫ్యాన్‌లు, లైట్‌లు, త్రాగునీటి వసతి, మరుగుదొడ్లు, ర్యాంప్ సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే 10రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన వీటన్నింటిని సిద్ధ పరచుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా గుర్తించ బడిన పోలింగ్ కేంద్రాలను వాటికి కేటాయించిన బిఎల్‌ఓలను ఇప్పటికే అప్రమత్తం చేశామని సెక్టోరియల్ అదికారులను కూడా నియమించామని అన్నారు. వీరితో పాటు పోలీస్ శాఖ అధికారులు కూడా సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు, పాల్వంచ డిఎస్పీ వెంకటేశు, తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంఇఓ కృష్ణయ్య, నియోజకవర్గ స్థాయి నోడల్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# గాయత్రీ ఆశ్రమంలో ప్రత్యేక హోమాలు



**దమ్మపేటరూరల్, ప్రభాతవార్త :** శరణ్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా స్థానిక శ్రీ గాయత్రీ ఆశ్రమంలో ప్రతి నిత్యం ప్రత్యేక హోమాలు, అభిషేకాలు , గాయత్రీ దేవి అమ్మవారికి ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర మూర్తిజీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. ఈ నెల 14 వతేదీనుండి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన క్రమంలో గాయత్రీ అమ్మవారికి తొమ్మిది అలంకరణలు, తొమ్మిది రకాల పిండి వంటలతో ప్రతి రోజు భక్తులు పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మూర్తిజీ మాట్లాడుతూ మంగళవారం అన్నపూర్ణా దేవి అవతారముగా భక్తులచేత అమ్మవారు పూజలందుకుంటున్నారని, ఈ భగవంతుని సృష్టిలో సకల జనులకు ఆకలి తీర్చే అమ్మగా దర్శనమిస్తుందన్నారు. సాక్షాత్తు ఆ పరమేశ్వరుడే అన్నపూర్ణేశ్వరి దగ్గర బిక్ష అడిగి తీసుకున్నారని, మానవ జనులమైన ఈ సృష్టిలోని వారందరూ అజ్ఞానంతో ఉన్నారని, సమయం వచ్చినప్పుడు అజ్ఞానం తొలగి జ్ఞాన వంతులైనప్పుడు మాత్రమే ఆధ్యాత్మికత అంటే అర్ధమవుతుందని అన్నారు. అన్నపూర్ణాదేవి అలంకరణ కావడంతో ఆశ్రమంలో పలువురు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. అదే ఇధంగా మండలంలోని గణేష్ పాడు ఆలయంలో ఆలయ నిర్మాణ కర్తలు గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులచే అన్న దానం గావించారు. స్థానిక అయ్యప్ప ఆలయంలో దుర్గాదేవి అమ్మవారికి పట్టువస్త్రములను పట్టణానికి చెందిన గాదంశెట్టి సుబ్బారావు తనయులు రాజు, వెంకటేశ్వరరావు కుటుంభ సభ్యులు ఆలయ అర్చకులు అవినాష్ పండిట్‌కు అందించారు.

# సుడిదోమ నివారణకు చర్యలు తీసుకోండి



**దమ్మపేటరూరల్, ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించే పంటలను సకల వ్యాధులనుండి కాపాడుకున్నప్పుడే అనుకున్న పంటదిగుబడి చేతికి అందివస్తుందని, పంటల దిగుబడిని నష్టపరిచే దోమ కాటువలన రైతులు నష్టపోతున్నారని మండల వ్యవసాయాధికారి చంద్రశేఖరరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని వరి పంట పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. మండలంలోని ఓ రైతు వరి పంటకు సుడిదోమ పోటు సోకిందని తమ పరిశీలన లో గుర్తించినట్లు తెలిపారు. దీనిని వెంటనే నివారించుకోవాలని తెలిపారు. అందుకు అవసరమైన క్రిమి సంహారక మందులను ఏవిధంగా ,ఏఏ మోతాదులో పిచికారి చేసుకోవాలో రైతులకు సూచించారు. వరి గింజ పాలుపోసుకునే దశలో (అంటే పొట్టదశ )సుడిదోమ పోటు బారిన వరిపంట పడుతున్నట్లు వ్యవసాయాధికారులు గుర్తించారు. దీని లక్షణాలు పంట మొదలు మొదటిసారిగా పచ్చగా పసుపురంగులోకి వస్తుందన్నారు. ఆ తర్వాత సుడులు సుడులు గా ఎండిపోతుందని అన్నారు. ఈ దోమ పోటు ఏఏ సందర్భాల్లో వ్యాప్తి చెందుతనే ప్రశ్నకు బదులుగా కాలిబాటలు తీయకపోవడం వలన, నత్రజని ఎరువులు అధికంగా వాడటం వలన, రోజులో పగటి ఉష్ణోగ్రతలో మార్పుల వలన ఈ దోమ పోటు సంభవిస్తుందన్నారు. ఈ దోమ పోటును సకాలంలో నివారించకుంటే దిగుబడి శాతం బాగా తగ్గే అవకాశం ఉందన్నారు. దీని నివారణకు లీటర్ నీటికి 0.4గ్రాముల డైనోటేప్యూరాన్ లేదా 0.6గ్రాముల పైమెట్రోజిన్ లేదా 0.48 మిల్లీలు ట్రైఫ్లూమేజోఫైరియం మందులను పిచికారి చేయాలన్నారు. ఈ విషయంలో రైతులకు ఎటువంటి అనుమానాలు వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, లేదంటే తమ సిబ్బంది కూడా అదుబాటులోనే ఉంటారని తగిన సలహాలకు, సూచనలకు సంప్రదించాలని రైతులకు సూచించారు.




## వాసవి దేవాలయంలో ప్రత్యేక పూజలు

### 365 రాగి కలిశాలతో అమ్మవారికి అభిషేకాలు

### శ్రీ మాంగళ్య గౌరి దేవి అలంకరణలో అమ్మవారు



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 48వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా మంగళవారం భక్తులకు శ్రీ మాంగళ్య గౌరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కాగా ఆలయంలో సుగుంద ద్రవ్యములు పూలు, పళ్ళు నది జలములతో 108 సుముంగళి స్త్రీలచే 108వన మూలికలతో 365 రాగి కలిసములతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా ఆలయంలో సామూహిక కుంకుమ పూజలను, సహస్ర నామార్చనలను నిర్వహించారు. వీటితో పాటు రోజువారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం బతుకమ్మలో మహిళలు ఆలయ ప్రాంగణంలో ఆటపాటలతో అలరించారు.

## చెక్‌పోస్టును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా మంగళవారం తనిఖీ చేశారు. చెక్‌పోస్టును సందర్శించిన కలెక్టర్ అక్కడ ఉన్న సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీ జరుపుతున్న తీరు ఇతర అంశాలను అడిగారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ తమ విధులను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు, డిఎస్పీ వెంకటేశు, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం చోరీ

**అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** బస్టాండ్ సమీపంలో మంగళవారం ఓ ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళారు. పేరాయిగూడెం గ్రామానికి చెందిన నార్లపాటి సోమేశ్వ రరావు బస్టాండ్‌లోని కార్గో పార్సిల్‌లో ఏజెంట్‌గా



పనిచేస్తు న్నాడు. ఈ క్రమంలో బస్టాండ్ ఆ వ ర ణ లో టిఎస్04ఇజె4002 నెంబర్ గల స్పెండర్ బండి పార్కింగ్ చేయగా గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళారు.

# జాతరకు ముస్తాబౌతున్న కోట మైసమ్మ దేవాలయం

**కారేపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయితీలో గల శ్రీ కోటమైసమ్మ దేవాలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల సందర్భంగా కోట మైసమ్మ ఏర్పాట్లు ముమ్మరంగా జాతర జరుగుతున్నాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో 2వ అతి పెద్ద జాతరగా చెప్పుకునే ఈ జాతర





మరికొద్దిరోజుల్లో భక్తులను కనువిందు చేయనుంది. కొలిచిన వారికి కొంగుబంగారమై భక్తులు తలచిన కోర్కెలు తీర్చే తల్లిగా ఆలయ ప్రాంగణంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కోటమైసమ్మ అమ్మవారి జాతర ఈ నెల 23వ తేదీ విజయదశమి నాడు ప్రారంభమై 5రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతుంది. అయితే ఆలయ కమిటీ వారు 5రోజులకు సంబందించి జరిగే జాతర ఏర్పాట్లను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఇతర జిల్లాల నుండి కూడా ఈ జాతరకు లక్ష మందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. వాహనపూజలకు ఇక్కడ చాలా ప్రసిద్ధి. ఈ ప్రాంతంలో నూతన వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు కుటుంబ సమేతంగా ఇక్కడికి వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు కుటుంబ సమేతంగా ఇక్కడికి వచ్చి వాహన పూజలు జరుపుకుంటారు. ఆలరింపచేయనున్న వినోదం జాతరను పురస్కరించుకుని ప్రతి ఏడాది ఇక్కడ చిన్నా, పెద్దలకు ప్రత్యేక వినోద వాతావరణం నెలకొంటుంది. జాతరకు వచ్చే ప్రజలకు వినోద కార్యక్రమాలు అందించే క్రమంలో రంగుల రాట్నాలు, ఇతర వినోద యంత్రాలు విశేషంగా ఆకట్టుకుంటాయి. కోలంబస్, సలంబర్, మినీట్రైన్, బ్రేక్‌డ్యాన్స్, కోలంబో, వంటి ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకునే విధంగా ఉంటాయి. ఆలయ ప్రాంగణంలో కొలువైన దేవతామూర్తులు శ్రీకోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో కొలువైన పలు దేవతామూర్తుల విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. పంచముఖ ఆంజనేయస్వామి, కైలాసనాథుడు, విఘ్నేశ్వరస్వామి, సరస్వతి అమ్మవారు తదితర దేవతామూర్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఏర్పాటు పనులు పూర్తికావస్తున్నాయి. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా తాత్కాలిక స్నానపు



గదులు, మరుగుదొడ్ల ఏర్పాట్లు జరిగాయి. అదే విధంగా విద్యుత్, నీరు ఇతర మౌలిక సదుపాయాలను దేవాదాయ శాఖ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. అనంతరామయ్య ట్రస్ట్ చైర్మన్ పట్టాబి రామారావు మాట్లాడుతూ.... జాతరకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శాంతి మద్దతుల పరిరక్షణలో పోలీస్ సిబ్బంది సహకారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుస్తుంది





## కోర్ కమిటీ సమావేశంలో ఎంపి నామ నాగేశ్వరరావు

**వైరారూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త:** వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు, కారేపల్లి, జూలురుపాడు మండలాల బిఆర్ఎస్ కోర్ కమిటీ సభ్యుల సమావేశం ఖమ్మంలో సూర్యతేజలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపి నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములునాయక్, వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఐక్యంగా ఉందని, ఇదేవిధంగా అందరు ముందుకు వెళ్లి బానోతు మదన్‌లాల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఇప్పటికే మండల సమావేశాలు, బూత్ కమిటీలు పూర్తి చేసుకున్నామని, మండల కోర్ కమిటీలు ఏర్పాటు చేసిన కోర్ కమిటీలు ప్రతిరోజు మండలంలో పర్యటించి ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహించి కెసిఆర్ సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ మేనిఫెస్టో వివరించాలని అన్నారు. మరల బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని కెసిఆర్ ముఖ్యమంత్రిగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు స్థానాలు బిఆర్ఎస్ గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కోర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా సిపిఎంకి కేటాయిస్తే భూక్యా గెలుపు సునాయాసమే...

**కొణిజర్ల, అక్టోబర్17, ప్రభాతవార్త:** తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలైన సిపిఎం, సిపిఐ పార్టీలతో పొత్తు కోసం ఆయా పార్టీల అధినాయకులతో చర్చలు జరుపుతున్న కాంగ్రెస్ పార్టీ ఆయా మిత్రపక్షాలకు చెరో రెండు ఎమ్మెల్యే స్థానాలు కోరుతుండటంతో వారి కోరిక మేరకు సిపిఎంకు వైరా కేటాయిస్తే గెలుపు ఖాయం అని, ప్రస్తుతం పోటీల్లో ఉన్న నేతల్లోఅలజడి మొదలైనట్లు వివిధ వర్గాల్లో చర్చనీయాంశం. స్థానికంగా ఆ పార్టీలో కీలక నేత అయిన భూక్యా వీరభద్రం గెలుపు అతి సునాయాసం అని వైరా నియోజకవర్గ ప్రజల్లో వినబడుతున్న చర్చ. భూక్యా వీరభద్రం గతంలో 2018 ఎన్నికల్లో పోటీ చేసిన ఓటమి చెందిన కూడా అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఏ చిన్న అవసరం వచ్చినా నేనున్నా అని వారి ధైర్యం చెప్పి వారి సమస్యలు పరిష్కారం చూపే వరకు కృషి చేసిన భూక్యా వీరభద్రం అనేక సందర్భాల్లో పోలీస్ వారు నిర్బంధాలు అనేక గిరిజన హక్కులు సాధనకు ప్రత్యేక పోరాటం కొనసాగించి, అదే గిరిజనుల పోడు భూమిని సాగు చేసుకొని జీవనం సాగిస్తున్న వారికి పోడు హక్కు సాధన లో అలుపెరగని పోరాటం కొనసాగించడంతో ఒ సందర్భంలో ప్రభుత్వం కక్షగట్టి పిడి యాక్ట్ కేసులు నమోదు చేసి జైలుకి కూడా పంపిన సందర్భాలు లేకపోలేదు. అయినా కూడా తన ప్రజాసేవలో మరీ బలంగా కొనసాగించి ఆఖరికి జైలులో కూడా ఖైదీల సమస్యలపై పోరా టం కొనసాగించి వారి పక్షాననిలిచి వైరా నియోజ కవర్గమే కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిల్లో భూక్యా వీరభద్రం తనదైన ముద్ర ప్రత్యేకం అని ప్రజలు అంటున్న తీరు చూస్తేనియోజకవర్గం నుండి సిపి ఎం అవకాశం ఇస్తే గెలుపు అతి సునాయాశమని చర్చ జరుగుతుంది. భూక్యా వీరభద్రం అంటేనే ప్రజా వ్యతిరేకం లేని నాయకుడని ప్రజలు అంటున్నారు. మరి రాజకీయ సమీకరణాలు ఏ విధంగా మారతాయో కాంగ్రెస్ కూడా మొదటి నుండి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులు కూడా వైరా టికెట్ మాకే కేటాయించాలని బలమైన ఒత్తిడి తెస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ, చివరి వైరా టికెట్ ఎవరికి కేటాయిస్తారో అతి త్వరలో తెలుస్తుంది.




# నీతోడు సంస్థ మనోహర్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా అవార్డు

### వేలాది మందికి రక్తదానం చేయించిన గుర్తింపుగా పురస్కారం



**వైరారూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త:** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 20వ వార్షికోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా వైరాకు చెందిన నీతోడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికయ్యారు. రక్తదానంతో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నందున శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఈ సంస్థను గుర్తించి రాష్ట్రస్థాయి సేవ అవార్డుకి ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఇన్‌కామ్ టాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ ఐఆర్ఎస్ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మా అమరేష్, టిఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్‌సివో కోఆర్డినేటర్ కొమ్మిన్ని కిషోర్, మోహన్‌రావు, సయ్యద్ మీరాసాహెబ్ పలువురు ముఖ్య అతిధులు మనోహర్‌కు అవార్డును అందజేశారు. నందిగామ మనోహర్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి ఉత్తమ సేవా అవార్డుకు ఎంపిక చేసిన ఎస్ఆర్ఎఫ్ అధినేతకు టీం సభ్యులందరికీ మనోహర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముున్ముందు నీతోడు సంస్థ సేవలను విస్తరింపజేసి వేలాది మందికి సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా మురళి, కీసర సీతారామరెడ్డి, మాచర్ల ఉదయ్, మేడా ఉపగ్న, అడపా వర్షిత, మేడా నూతన, ఏనగంటి నరేంద్రకుమారి, షేక్ హైమద్‌పాషా, కొండా ఉపేందర్, తాటిపల్లి రణధీర్, మేడా మోహన్‌కృష్ణ, వడ్డే అభి తదితరులు పాల్గొన్నారు.

# మదన్‌లాల్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



**వైరారూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త:** వైరా మండలం గరికపాడు గ్రామంలో మంగళవారం రాత్రి బిఆర్ఎస్ జిల్లా నాయకులు గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ గెలుపు ధ్యేయంగా అందరం కలిసి పనిచేసి గ్రామంలో పెద్దఎత్తున బిఆర్ఎస్‌కు మెజారిటీ ఓట్లు వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తిరిగి వివరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిలూరి శ్రీనివాసరెడ్డి, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, కోట సందీప్, తేళ్ళూరి నాగరాజు, మాతంగి శ్రీను, జిల్లా నర్సింహారావు, పంతంగి శ్రీను, తిరుమలగిరి శ్రీను, పంతంగి తిరపతిరావు, కొరకొప్పు ఏసు, సుంకరకృష్ణ పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం

**హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 17 ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ పట్టణంలోని శివాలయం బజార్‌కు చెందిన మనీషా (28), ఇద్దరు పిల్లలతో కనిపించకుండా ఎక్కడికో పోయిందని భర్త గుంజ నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ 2 ఎండి.జహంగీర్ మంగళవారం తెలిపారు. మనీషా 11 సంవత్సరాల క్రితం నాగరాజును ప్రేమించి వివాహం చేసుకోగా వారికి కుమారుడు రాహుల్, కుమార్తె ఊర్మిళ ఉన్నారు.




## సత్తుపల్లి నియోజకవర్గ బీసీ సంఘ కార్యదర్శి మానుకోట



**సత్తుపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**
సత్తుపల్లి పట్టణానికి చెందిన మానుకోట ప్రసాద్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా, జాతీయ బీసీ సంక్షేమ యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కందుకూరి మారేశ్వరరావునులను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు నియామక పత్రాలను అందజేశారు. మంగళవారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఇట్టి నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా మానుకోట ప్రసాద్, కందుకూరి మారేశ్వరరావునులు మాట్లాడుతూ ఈ నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు దుస్తా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మల్లేలి శ్రీనివాస్, సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు చిల్లపల్లి మాధవ, జిల్లా కార్యదర్శి గుడిద రామకృష్ణ, నియోజకవర్గ ఉపాధ్యక్షులు తిన్నవల్లి రంగారావు, నియోజకవర్గ గౌరవ సలహాదారులు చిల్లగుండ్ల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి వీరవాడ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఆదరించండి గడపగడపకు చైర్మన్ ప్రచారం



**సత్తుపల్లి, అక్టోబర్ 17,ప్రభాతవార్త:**
రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య గెలుపును కాంక్షిస్తూ పట్టణంలోని 14వ వార్డు గాంధీనగర్‌లో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆకాక్షించారు. గత తొమ్మిదేళ్లగా బీఆర్ఎస్ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఉందని నియోజకవర్గంలో ప్రతి ఇంటి నుండి కనీసం ఒక్క వ్యక్తి సంక్షేమ పథకం యొక్క ఫలాన్ని పొందారని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫోస్టోను ప్రజల దృష్టికి తీసుకెళ్లి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు వరుసగా మూడు దఫాలుగా గెలిచారని, నాలుగో విజయాన్ని అందించడానికి మనం కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు పేరొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుండ్ర రాఘవేంద్రరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, కౌన్సిలర్ సూరిబాబు, కో ఆప్షన్ సభ్యులు తడికమళ్ల ప్రకాష్‌రావు, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అంకం రాజు, బీఆర్ఎస్ నాయకులు నరుకుళ్ల శ్రీను, మేకల నర్సింహారావు, అబ్దుల్లా, వెనిగళ్ల గోపి, వేములపల్లి మధు, మరికంటి శ్రీను, చింతల సత్యనారాయణ, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వల్లభనేని పవణ్, పర్వతనేని వేణు, కోట రాజ్ కుమార్, జొన్నలగడ్డ కృష్ణ, సతీష్, వీరేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి, ఎస్‌టి కేసులపై విచారణ జరిపిన ఏసిపి

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలంలోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొలనూర్, శానగొండ గ్రామాలలో జరిగిన సంఘటనలకు సంబంధించి నమోదైన ఎస్‌సి, ఎస్‌టి కేసులపై పెద్దపల్లి ఏసిపి మహేష్ మంగళవారం విచారణ చేపట్టారు. కొలనూర్ లో ఉపాధ్యాయురాలిని వేధించిన అలాగే శానగొండ భూవివాదంలో చోటుచేసుకున్న వివాదంపై నమోదైన ఎస్‌సి, ఎస్‌టి కేసులలో స్థానికులను అలాగే సాక్షులను అడిగి కేసుకు సంబంధించిన పూర్తి వివరాల పై విచారణ చేపట్టారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కొండూరు



**తల్లాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త**
మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ ప్రారంభించారు. గురుస్వామి గోవిందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 46 మంది అయ్యప్పస్వాములు కార్యక్రమం ఏర్పాటు



చేశారు. కార్యక్రమానంతరం మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. బాబును పరామర్శించారు. ఆయన వెంట గోపిశెట్టి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, షేక్ యాకుబ్‌పాషా, బి. నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ గోవిందు శ్రీనివాసరావు, బానోతు నరసింహారావు, పోట్రు శ్రీను పాల్గొన్నారు.

## జేవీఆర్ ఓసీని సందర్శించిన సింగరేణి జిఎం

**సత్తుపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:**



కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారి, కాలరీస్ మేనేజర్ నర్సింహారావు, ఏరియా ఇంజనీర్ వివి దుర్గా ప్రసాద్‌లతో కలిసి సుశీ వ్యూ పాయింట్ మరియు జికెఆర్ 1 అండ్ 2 వ్యూ పాయింటల్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జీఎం జేవీఆర్‌ఓసీ అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఓసీలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహిస్తూ లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం జేవీఆర్ ఓసీ సిహెచ్‌పి బంకర్‌ల చుట్టు పక్కల డస్ట్ మరియు బొగ్గు లేకుండా చూడాలని సూచించారు. అలాగే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బొగ్గు రవాణా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వివి. దుర్గా ప్రసాద్, సీహెచ్‌పి ఇంచార్జి, ఇంజనీర్లు రాకేష్, ముక్కు మోహన్, ప్రదీప్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

## సీఎం బహిరంగ సభా స్థలిని పరిశీలించిన సిఐ



**కల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
పట్టణంలోని తిరువూరు రోడ్‌లో గల మారుతి నగర్‌లో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో నవంబర్ 1వ తేదీన జరిగే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేస్తున్న సభా స్థలిని మంగళవారం పోలీస్ అధికారులు సిఐ హనూక్ పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, రాచమళ్ళ నాగేశ్వరరావు, అజ్మీర జమలయ్య, మూర్ధాల పిచ్చిరెడ్డి, మాంచల కృష్ణ, ఇనపనూరి మోహనరావు, మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఈఈను కృతజ్ఞతలు తెలిపిన రైతులు



**కల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**
రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఇరిగేషన్ ఈఈ మందా లక్ష్మీనారాయణ గ్రామాల్లో రైతులను కలిసి ఎన్ఎస్‌పి నీటిని అందరి పంట పొలాలకు చేరాలా తగు చర్యలు తీసుకుంటున్నారు. మండల పరిధిలోని హనుమతండా, లక్ష్మా తండా, రంగం బంజర్, పాయ్‌పూర్ తదితర గ్రామాల రైతులతో కలిసి రాత్రి గం. 11.00ల నుంచి గం. 1.00 వరకు ఎన్ఎస్‌పి కాలువ వెంట ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పంట పొలాలను పరిశీలిస్తూ అందరికి నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు ఈఈకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## రాంపూర్ పంప్ హౌస్

# ప్రయోజనాలపై ప్రజాభిప్రాయ సేకరణ

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలం రాంపూర్ లో ఎస్ఆర్ఎస్‌పి రివర్స్ పంప్ హౌస్ వద్ద మంగళవారం వరద కాలువ ప్రాంత అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతాతో పాటు ఆర్‌డివో పర్యావరణ పరిరక్షణ శిక్షణ పరిశోధన సంస్థ ఇంజనీర్ బిక్షపతి తో పాటు ఎస్ఆర్ఎస్‌పి ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంపూర్ వద్ద ఏర్పాటు చేసిన రివర్స్ పంప్ హౌస్ వల్ల తమకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని నీటి సాగుతో పాటు ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అభివృద్ధిలోకి వచ్చి తమ బాధలు తీరాయని పలువురు రైతులు పేర్కొన్నారు. అంతేకాకుండా భూగర్భ జలాల పెంపుతో పాటు పంటల సాగుకు నీటి వనరుల సౌలభ్యం వల్ల తమ బాధలు తొలగిపోయి ఈ ప్రాంతం ఆహ్లాదకరంగా మారిందని అన్నారు. అంతేకాకుండా వరద కాలువ జీవనదిగా మారడంతో పాటు జలకల సంతరించి చెట్టు చేమ పక్షులు పర్యావరణం కూడా ఆహ్లాదకరంగా మారిందని, కాకపోతే భారీ వర్షాల వల్ల కోతలు పడడం వల్ల కాస్త ఇబ్బందిగా మారిందని, దీన్ని పై అధికారులు సత్వర చర్యలు గైకొనాలని రైతులు కోరారు. అయితే వర్షాల మూలంగా ఏర్పడే పూడికను నివారించేందుకు ఉపాధీ హామీ కూలీలతో అంధకాలను తప్పించే అవకాశం పై ఆలోచిస్తామని ఆడిషనల్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, ఇరిగేషన్ డిఈ తిరుపతి, ఈపిటిఆర్ఐ ఎక్స్‌పర్ట్ వెంకటేశం, ఇరిగేషన్ ఇంజనీర్లు వెంకటేశం, అరుణ్ కుమార్, మల్యాల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, వర్క్ ఇన్స్పెక్టర్ దాది మహేష్ పాల్గొన్నారు.

# ఉపేందరరెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి:ఉన్నం

***నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:***

పాలేరు అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి గెలుపే ధ్యేయంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం బుద్దారం, కొంగర గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీల సమావేశం జరిగింది. ఈ సమావేశాలలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన చెప్పారు. అభ్యర్థి కందాళ ఉపేందరరెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లాగ పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశాలలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, బుద్దారం గ్రామ సర్పంచ్ సామినేని శిరీష, మండల బిఆర్ఎస్ నాయకులు సామినేని వాసు, నాయకులు గారపాటి నర్సింహారావు, ఎస్.కే. హుస్సేన్, నంబూరి సత్యనారాయణ, మాగి శాంతయ్య, కందుల కోటేశ్వరరావు, చిట్టూరి నాగయ్య, అప్పారావు, జంపాని వెంకటేశ్వర్లు, మాగి వెంకటరత్నం, ఏసు, శ్రీనాథ్, అంబటి వీరబాబు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికలో బోరు మోటారుకు రిపేరు పనులు



***కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:***

కామేపల్లి మండలం ముచ్చర్లలో సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలో స్మశాన వాటికలో ఉన్న బోరు మోటారుకు రిపేరు పనులను మంగళవారం చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూపంచాయితీ సమగ్ర అభివృద్ధికి,ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలను కల్పించి ఆదర్శ పంచాయితీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. తమకృషికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## నత్త నడకన సాగుతున్న ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తు పనులు



***కామేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:***

కామేపల్లి మండలం తాళ్ళగూడెం నుంచి కొత్తలింగాల వరకు ప్రధాన రహదారిలో ఇటీవల చేపట్టిన ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మత్తు పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. పనులు చేపట్టిన సదరు కాంట్రాక్టర్ సకాలంలో పనులు చేయకపోవడంతో రహదారిపై దుమ్ము, దూళి వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. భారీ వాహనాలు వెళ్ళే సమయంలో దుమ్ముతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రయాణీకులు వాపోతున్నారు. రహదారి ప్రక్కనే ఉన్న నివాసగృహాల ప్రజలు కూడా దుమ్ము, ధూళితో నానా అవస్థలు పడుతున్నారు. ఒక దశలో అనారోగ్యంకు గురవుతున్నారు. ఇప్పట్టికైనా ఈ విషయంను ఆర్ అండ్ బి జిల్లా అధికారులు దృష్టి సారించి రోడ్డు మరమ్మత్తు పనులు త్వరిగతగిన పూర్తి చేసి అవస్థలను నివారించాలని గ్రామస్తులు, వాహనదారులు ,ప్రయాణీకులు, ప్రజా ప్రతినిధులు మంగళవారం డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.


## బహుజన బతుకమ్మ ముగింపు సభ పోస్టర్ ఆవిష్కరణ



***ముదిగొండ,అక్టోబర్ 17, ప్రభాతవార్త :***

ముదిగొండ మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ ముగింపు పోస్టర్‌ను ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరణ చేశారు. ఈ నెల 22న వల్లభి గ్రామంలో బహుజన బతుకమ్మ ముగింపు సభ జరుగుతుందని , ఈ సభకు విమలక్క ముఖ్య అతిథిగా హాజరువుతారని ముగింపు సభ కన్వీనర్ బిచ్చాల అన్వేష్ తెలిపారు. గత 10సంవత్సరాలుగా విమలక్క బహుజనుల శ్రేయస్సు కోరుతూ బహుజన బతుకమ్మ పేరుతో బహుజన బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సంవత్సరం అందరి కోరిక మేరకు ముగింపు సభ మన జిల్లా పరిధిలోని వల్లభి విచ్చేస్తున్నారని తెలిపారు. అనంతరం బహుజన బిడ్డలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉసికల రమేష్, బిచ్చాల బిక్షం, మెట్టెల సతీష్, దేవపొంగు వెంకటేశ్వర్లు, చిలకల రామకృష్ణ, రాజనాల లక్ష్మీనారాయణ, రేఖ, వీరబాబు, బిచ్చాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



***తిరుమలాయపాలెం, అక్టోబర్ 17, ప్రభాతవార్త :***

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదర్శయూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం సర్వాయి పాపన్నగౌడ్ సెంటర్లు అమ్మవారిని అలంకరించిన మండపాల్లో ప్రతిష్టించి ఎంతో ఉత్సాహంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతిరోజు వివిధ అవతారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తూ వారు కోరుకున్న కోరికలను తీరుస్తున్నారని, ఉత్సవ కమిటీ సభ్యులు తెలుపుతున్నారు. 3వ రోజు అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ప్రతిరోజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించే వారికి ప్రకాష్ పూజారి వేదమంత్రాల మధ్య అమ్మవారికి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామంలో ప్రజలంతా సుఖశాంతులతో పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కావిటి రోషన్, చామకూరి శ్రీనివాస్, ఉడుగుల బిక్షం, విగ్రహ దాత చామకూరి రవీందర్, దంపతులు కటోజు రామ్మూర్తి, చామకూరి చంద్రయ్య, కటోజు సాయి, నాతి వినయ్, నాతి ప్రశాంత్, చామకూరి వీరబాబు, చామకూరి నందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పోరాటయోధుడు కర్నాటి కృష్ణయ్య



***నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:***

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసిన ప్రజా పోరాటయోధుడు కర్నాటి కృష్ణయ్య అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు వెల్లడించారు. ఖమ్మం ద్విసభ్య నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు, స్వర్గీయ కర్నాటి కృష్ణయ్య 25వ వర్ధంతి వేడుకలు మంగళవారం నేలకొండపల్లి లోని కర్నాటి భవన్ నందు మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి కృష్ణయ్య స్మారక స్థూపంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత సిపిఐ పతాకాన్ని పార్టీ నాయకుడు కనకబండి సీతారాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు మాట్లాడుతూ కర్నాటి కృష్ణయ్య పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చెప్పారు. సిపిఐ పార్టీ నాయకుడుగా, ప్రజాప్రతినిధిగా కర్నాటి కృష్ణయ్య ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన ఉద్యమాల గురించి ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గసభ్యులు కర్నాటి భానుప్రసాదు, మండల సహాయ కార్యదర్శులు మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాల్తియా శ్రీను, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, మండల నాయకులు మచ్చా రఘుపతిరావు, కర్నాటి రవీందర్, మచ్చా రేణుక, చావా గణపతి, కర్నాటి నళినీరాణి, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఎం కిసాన్ సమ్మాన్‌నిధిని సద్వినియోగం చేసుకోండి



***నేలకొండపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:***

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధి పథకంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ ఎస్.విజయచందర్ వెల్లడించారు. మంగళవారం చెన్నారం గ్రామం నందు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధి పథకంలో రైతులతో ఇ-కేవైసి చేయించే కార్యక్రమంను నిర్వహించారు. ఎన్‌పిసిఐ మ్యాపింగ్ కొరకు పోస్టాఫీసు అకౌంట్ ఓపెన్‌చేసి ఎన్‌పిసిఐ ఆధార్ లింక్ చేయించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి డి.అరుణకుమారి, ఏఇవో ఐ.ఉదయ్‌కిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పారిశుద్ధ్య కార్మికునికి గాయాలు..

***జమ్మికుంట, ప్రభాత వార్త:***

మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న జమ్మికుంట మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు అంబాల మొగిళి కొత్తపల్లిలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తుం డగా ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో పారిశుద్ధ్య కార్మికుడు మొగిళికి గాయాలయ్యాయి. ప్రమాద సంఘటనపై చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు వెంటనే స్పందించి గాయాలపాలైన పారిశుద్ధ్య కార్మికుడు మొగిళిని జమ్మికుంటలోని ఒక ప్రైవేట్ హస్పటల్ లో చేర్పించి దగ్గరుండి వైద్య చికిత్స చేయించారు.

# అభ్యర్థుల ఖర్చుల వివరాలు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

**అభ్యర్థి ఎన్నికల ఖర్చు గరిష్ట పరిమితి రూ. 40లక్షలు**

**సభలు, సమావేశాలు, ఫ్లెక్సీలు, కరపత్రాల ఖర్చు అభ్యర్థి ఖాతాలోనే జమ చేయాలి**

**అకౌంటింగ్ బృందాల అవగాహనలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**





**ఖమ్మం, అక్టోబర్ 17, ప్రభాతవార్త ః**

శాసన సభ సాదారణ ఎన్నికలలో ప్రతి అభ్యర్ధి ఎన్నికల వివరాలను భారత ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్ శుక్రవారం మంగళవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శాసనసభ సాదృారణ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుల నమోదుపై అకౌంటింగ్ బృందాలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... రానున్న శాసనసభ సాధారణ ఎన్నికల సమయంలో అభ్యర్దుల ఎన్నికల ఖర్చుల వివరాలను నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నమోదు చేయాలని, పారదర్శకంగా ప్రతి అభ్యర్ధికి సమాన హక్కులు కల్పిస్తూ ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో శాసన సభ నియోజకవర్గానికి అభ్యర్ధి ఎన్నికల ఖర్చును గరిష్ట పరిమితి రూ. 40లక్షలుగా నిర్ధారించిందని కలెక్టర్ తెలిపారు. రాబోయే రోజులలో జిల్లాలో జరిగే రాజకీయ పార్టీల సమావేశాలు సభలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరపత్రాలు పంపిణీ, ప్రచార ప్రకటనలు, వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు వాటికి అయ్యే వివరాలను నిశితంగా పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అభ్యర్ధి ఖాతాలో నమోదు చేయాలన్నారు. ప్రతి ఖర్యుకు ఆధారాలు నిర్వహించాలన్నారు. నామినేషన్ వేసినప్పటి నుంచి అభ్యర్థి ఎన్నికల కోసం చేసే ఖర్చులకు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాల్సి ఉంటుందని, అందులో నుంచి మాత్రమే ఎన్నికల ఖర్చులు చేయాలని, వీటిని పరిశీలించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, వీడియో వీవింగ్ బృందాలు, అకౌంటింగ్ బృందాలు, మానిటరింగ్ సెల్ కాల్ సెంటర్, స్టాటిటిక్ సర్వేలైన్స్ బృందాలు, వ్యయ మానిటరింగ్ సెల్ మొదలకు బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని కాల్ సూచించారు. జిల్లాలో ఇకపై ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ఎన్నికల కరపత్రాలు ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ఫ్లెక్సీలపై ఎవ్వరు ముద్రిస్తున్నారో... వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ప్రింట్ చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతరం నిఘా ఉండాలని, అభ్యర్దులు ఎన్నికల ఖర్చుపై అధికారులు డేగ కన్నుతో పరిశీలించాలని అన్నారు. ప్రజా ప్రాతినిద్య 1951 ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవ పరిశీలన, స్వీప్ నోడల్ అధికారులు బృందాలకు తమ విధులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, జిల్లా వ్యవసాయ అదికారిణి విజయనిర్మల, ఏఈవోలు, ఆడిట్ అధికారులు, అకౌంట్, విఎస్టీ, వివిటీ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కంట్రోల్ రూమ్ తనిఖీ

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం,అక్టోబర్ 17, ప్రభాతవార్త ః**

నూతన కలెక్టరేట్‌లో నిర్వహించబడుచున్న ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్‌కి వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. కంట్రోల్ రూమ్‌లో ప్రదర్శించిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎంసీసీ, ఎవ్ఎస్టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ టీముల విరాలు, సంప్రదించాల్సిన నెంబర్లతో సహా ఉన్న ఫ్లెక్సీలను పరిశీలించారు. సీ విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా 72ఫిర్యాదులు రాగా, పరిష్కరిచినట్లు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 343కాల్స్ వచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబందిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 21చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, సీసీ కెమెరాలు అమర్చినట్లు, అట్టి సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్ ద్వారా నిఘా పెట్టాలన్నారు. కంట్రోల్ రూమ్ టోల్ ప్రి నెంబర్ 1950, 9063211298లకు కాల్ చేసి ఫిర్యాదులు, సందేహాలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, సీపీఓ ఏ శ్రీనివాస్, కలెక్టర్ పర్యవేక్షకులు మదన్‌గోపాలన, రంజిత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి పొందిన తర్వాతనే ప్రచార సామాగ్రి ముద్రించాలి

**- ఎంసీఎంసీ నోడల్ అధికారి, డీపీఆర్‌వో శ్రీనివాసరావు**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**



అనుమతి పొందిన తర్వాతనే ప్రచార సామాగ్రి ముద్రించాలని జిల్లా పౌర సంబంధాల అధికారి, ఎంసీ ఎంసీ నోడల్ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఐడీవోసీ కార్యాలయంలోని మీడియం కేంద్రంలో జిల్లా ఎన్నికల వ్యయ నియంత్రణ అధికారి, జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులతో సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రచారం కోసం ముద్రించే కరపత్రాలు, పోస్టర్లు తదితర అంశాలపై తీసుకోవాల్సిన అనుమతులపై మాట్లాడారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు మేరకు ప్రతీ ముద్రణకు తప్పనిసరిగా అనుమతి పొందాలని, ఎన్నికల ప్రచారానికి వినియోగించే కరపత్రాలు, పోస్టర్లు లాంటి ప్రచార సామాగ్రి ముద్రణకు ముందుగా భారత ఎన్నికల సంఘం నిబంధనలు సెక్షన్ 127 ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. ప్రచురణకు ఇదనదరు వ్యక్తుల డిక్లరేషన్ ఇవ్వాలని చెప్పారు. ముద్రించే ప్రతిపై ముద్రణ సంస్థ పేరు, సెల్ నంబర్, ముద్రించిన కాపీల సంఖ్య, ప్రచురణ కర్త పేరు తెలియజేయాలని చెప్పారు. అనుమతులు లేకుండా ప్రచార ప్రతులు ముద్రణ చేస్తే ఎన్నికల సంఘం నియమావాళి ప్రకారం చర్యలుంటాయని, రూ.2 వేలు జరిమానాతో పాటు ఆరు నెలలు జైలుశిక్ష ఉంటుందన్నారు.



## ఎన్నికల నిబంధనలు పాటించండి

**- కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్**

**చంద్రుగొండ, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**

ప్రతీ ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మండలంలోని గానుగపాడు గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఎన్నికల నియమావళిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గొడవలు, ఘర్షణలకు తావులేకుండా గ్రామాల్లో ప్రశాంత వాతావ రణం ఉండేలా ప్రజలు సహకరించాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహ కరించాలని కోరారు. జూలూరుపాడు సీఐ శ్రీనివా సరావు, ఎస్సై మాచినేని రవి పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్ట నిఘా కొనసాగించాలి : కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**



పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్ట నిఘా కొనసాగించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. చెక్ పోస్టుల్లో పటిష్ట నిఘా, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశాలపై ఎలాంటి వ్యత్యాసాలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, జిల్లా యంత్రాంగం ఖచ్చితంగా ఎన్నికల నియమ, నిబంధనలు పాటించాలని, నియోజకవర్గాల్లోని ప్రతీ పోలింగ్ కేంద్రంలో వికలాంగులకు తాగునీరు, విదునయత్, మరుగుదొడ్లు, ర్యాంపులు, ప్రాథమిక సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు. సౌకర్యాలు కల్పనలో ఎక్కడైనా లోపాలుంటే తక్షణమే ఆ పోలింగ్ కేంద్రాల్లో పది రోజుల్లోపు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలు ఉల్లంఘున జరగకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని, విధుల్లో అలసత్వం వహిస్తే ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# వచ్చేనెలాఖరు వరకు పాల్వంచ పట్టణంలో మంచినీటి సరఫరా అందరికీ అందాలి

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 17 – ప్రభాతవార్త:**



నవంబర్ నెలాఖరి వరకు పాల్వంచ పట్టణ పరిధిలో మంచినీటి సరఫరా అందరికీ అందాలని కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక పబ్లిక్ హెల్త్, మున్సిపల్ కమిషనర్, మిషన్ భగీరథ అధికారులతో మంచినీటి, సమస్యపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

కలెక్టర్ పనుల పురోగతిపై ఆరా తీశారు. పాల్వంచ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని మిషన్ భగీరథ అర్బన్ పనులను సమీక్షించారు. పైప్‌లైన్, ట్యాంకులు త్వరగా పూర్తి చేయాలని, నెలాఖరుకల్లా పూర్తి స్థాయిలో మంచినీటి సరఫరా జరగాలని అన్నారు.

టాపింగ్ పాయింట్‌ల ద్వారా పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేయాలని మిషన్ భగీరథ రూరల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ నళిని, ఇంట్రా ఈఈ తిరుమలేష్, మున్సిపల్ డీఈ మురళి, పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.